సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ


suryaapragna71@gmail.com
బుధవారం 3 ఏప్రిల్ 2024
పేజీలు 12




# కరెంట్ అఫైర్స్




## General English ★ DSC తెలుగు సాహిత్యం









పోటీపరీక్షల ప్రత్యేకం

## విజేతల క్లబ్‌లో ఉండాలంటే....

# కొంత మార్గదర్శనం ... మరికొంత కాన్సెప్ట్..!

**పోటీ పరీక్షలు రాస్తే కొందరికే ఉద్యోగాలు వస్తాయి, ఎందుకు? అని మనం ప్రశ్నిద్దాం! జవాబు, ఉద్యోగాల సంఖ్య తక్కువ, పరిమితం కాబట్టి. మరి ఈ వ్యాఖ్యానం నిజమేనా? నేనంటోంది ఆ ఉద్యోగాలు పొందిన వారిలో మనమూ ఎందుకు లేము? ఉద్యోగాల సంఖ్య ఎక్కువా లేదా తక్కువ కాదు. విజేతల క్లబ్‌లో మనం ఎందుకు చేరడం లేదు? ఒకసారి ప్రశ్నించుకుందాం.**

మొన్నటికి మొన్న గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో యాభై, అరవై మార్కులు సాధించి నెగిటివ్ మార్కుల మేనేజ్ మెంట్ లేక 20కి పడిపోయినవారు లక్షల్లో ఉన్నారు. ఎందుకిలా జరిగింది? ఈ విషయాన్ని మీరందరూ కొంచెం గట్టిగానే ఆలోచించాలి. ఆలోచన తర్వాత ఒక నిర్ణయానికి రావాలి. అనంతరం మళ్ళీ ఆ తప్పు చేయవద్దు.

పోటీ పరీక్షలకి ప్రిపేర్ అయ్యేవారికి ఓర్పు, సహనం, ఆలోచన, విశ్లేషణ ఉండాలి. దుందుడుకు స్వభావం నప్పదు. రేపటిరోజున జాబ్‌లో వందల వేల మందితో మమేకం అయి జాబ్ చేయాలి. “అమ్మయ్య, నాకు జాబ్ వచ్చింది, ఇక చాలులే, నా వరకు నాకు ఓకే, బాగానే ఉంది.” అని అనుకోవడానికి లేదు. ప్రభుత్వం తరుపున లక్షల మందికి జవాబుదారీ కావాలి. విసుక్కోకూడదు. తూలనాడకూడదు. జవాబుదారీగా ప్రభుత్వానికి కూడా ఉండాలి.

ఈ పరంపరలో ముందుగా మెయిన్స్‌లో భాగంగా సబ్జెక్టుల ప్రిపరేషన్ ఎలా ఉండాలి? అన్న అంశంలో భాగంగా ‘ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి’ గురించి ఒక మంచి కాన్సెప్ట్ చెప్పుకుందాం! ఈ వారం మన కాన్సెప్ట్ ‘శాతవాహనులు-బ్రాహ్మణులు’ అన్నది. గత పోటీ పరీక్షల్లో శాతవాహనులు ఏ కులస్తులు అని అడిగారు. కనుక మొదటిగా కులాలు పుట్టింది, పుట్టించింది శాతవాహనులే కావడం విశేషం. ఇక్కడ కులం వేరు, వర్ణం వేరు. మనువు సృష్టించిన వర్ణవ్యవస్థలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అని నాలుగు వర్ణాలుఉన్నాయి. ఇందులో శాతవాహనులు బ్రాహ్మణులు అని చెప్పబడింది. దీనికనుగుణంగానే శాతవాహన రాజులు పురాణాలు రాయించి, తమ స్థాయిని సమర్ధించుకున్నారు. కనుకనే మత్స్యపురాణం శాతవాహన రాజులని 30 మందిగా పేర్కొంది.

ఇక్కడ మనకి మరో సమస్య వస్తుంది. శాతవాహనులు బ్రాహ్మణులు కదా? మరి క్షత్రియులలాగ పరిపాలన చేసారేమిటి? అలానే ఆంధ్రా, తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటకలను క్షత్రియులు కాక బ్రాహ్మణులయిన శాతవాహనులు పాలించడం ఏమిటి? బ్రాహ్మణులు క్షత్రియులకి రాజగురువులుగా, మంత్రులుగా, ఆంతరంగిక సలహా దారులుగా ఉండాలి గాని ఆంధ్రాని 450 సంవత్సరాలు పాలించడం ఏమిటి? అంటే, ఆంధ్రాలో ఆ సమయానికి క్షత్రియ వ్యవస్థ వర్ణ వ్యవస్థ ప్రభావం అంతగా లేదు. పాలించుకోవడానికి కావలసి నన్ని సహజ వనరులున్నాయి. కనుక బ్రాహ్మణులైన శాతవాహనులు పరిపాలనా బాధ్యతను చేపట్టి విజయవంతంగా పాలించారు.



అలానే ఇనుము వాడకం వల్ల అనేక ప్రదేశాలు పంట పొలాలుగా మార్చబడినాయి. హాలికలు అనే వారి నాగళ్ళ వ్యవసాయ క్షేత్రాలను సీత క్షేత్రాలుగా (పచ్చని పంటల పొలాలు) మార్చేసాయి. దీనిద్వారా వ్యవసాయం చేసిన శూద్ర వర్ణాల వారి ఆర్థికత పెరిగింది. కనుక పైనున్న పాలకులను ప్రశ్నించడం ప్రారంభించారు. కనుక వీరి వద్ద కల ఆర్థిక మిగులును పన్నుల రూపేణా లాగాలని రకరకాల పన్నులు ప్రవేశపెట్టారు. ఇలా శాతవాహన కాలానికి భాగ, బలి, హిరణ్య, తుల్యమేయ, కారుకర గా పన్నుల వ్యవస్థ పరిణమించింది.

ఇక శాతవాహనులు బ్రాహ్మణులు కనుక వారి పాలనలో ప్రధానవిధి వర్ణాశ్రమ ధర్మ రక్షణ మరియు వైదిక మత పునరుద్ధరణ. దుష్టులను శిక్షించాలన్నది నిజమే, అది జరిగింది. కానీ వీరి ప్రథమ ప్రాధాన్యం మాత్రం వర్ణ సంకరం కాకుండా కాపాడుకోవడం. కనుకనే గౌతమీపుత్ర శాతకర్ణికి ‘ఏకబ్రాహ్మణ’ అనే బిరుదు ఉంది. తమ వర్ణాన్ని కాపాడుకోవటానికే గౌతమీపుత్ర శాతకర్ణి శకులతో 18సంవత్సరాలు యుద్ధం చేసి నహపాణుని ఓడించడం జరిగింది. అంతేకాదు, క్షత్రియ దర్పమాన మర్దన బిరుదు పొందడం జరిగింది. అంటే తాను బ్రాహ్మణుడు కనుక క్షత్రియులైన శకుల దర్పాన్ని, మదాన్ని అణిచినవాడని అర్థం.

శాతవాహన రాజులు యజ్ఞాలు చేయడం కూడా వారి బ్రాహ్మణత్వానికి నిదర్శనం. రెండో శాతకర్ణి చేసిన యజ్ఞాలు మరియు ఒక రాజు యజ్ఞశ్రీ శాతకర్ణి అయితే యజ్ఞాలు చేసి చేసి యజ్ఞశ్రీ బిరుదు పొందడం కూడా శాతవాహనుల బ్రాహ్మణాభిమానానికి నిదర్శనం. మనకి పోటీ పరీక్షల్లో శాతవాహనులు ఏ మతస్థులు? అని అడిగితే వైదికం అని ఆన్సర్ చేయాలి. వైదిక మతస్థుల లక్షణాలు అడిగినపుడు యజ్ఞాలు చేయడం, పురాణాలు రాయించడం, వర్ణాశ్రమ ధర్మాలు కాపాడడం, వైదికధర్మ ప్రతిష్ఠాపన అని బిరుదులు పొందడం, తిథివార నక్షత్రాదులను బట్టి పాలించడం ఇవన్నీయూ వైదికం లక్షణాలే.

శాతవాహనులు బ్రాహ్మణులు మరియు వైదిక మతస్థులు. కానీ పరమత అసహనపరులు కాదు. నాటి కాలంనాటి జైనం, బౌద్ధాలకి సముచిత ఆదరణ కల్పించారు. మీకో విషయం తెలుసా? శాతవాహనులు తొలుత జైన మతస్థులు. ఇంకో విషయం తెలుసా? శాతవాహనరాణులు బౌద్ధ మతాన్ని పాటించారు. ఇంకా వివిధ వృత్తి సంఘాల వారు వ్యవసాయదారులు, చేతి వృత్తుల వారు కూడా బౌద్ధ మతాన్ని అవలంబించారు. పరమత సహనం శాతవాహనుల ప్రథమ లక్షణం. శాతవాహన రాజులు సైతం బ్రాహ్మణులైనా, వైదిక మతస్థులయినా, రెండో శాతకర్ణి సాంచి బౌద్ధ స్థూపానికి దక్షిణ తోరణం నిర్మించాడు. అలానే గౌతమీపుత్ర శాతకర్ణి కుమారుడు వాశిష్టపుత్ర ద్వితీయ పులోమావి అమరావతి బౌద్ధ స్థూపానికి నగిషీలు చెక్కించి అలంకరణలు పేర్చి పునరుద్ధరణ చేసాడు. ఇక యజ్ఞశ్రీ శాతకర్ణి పక్కా యజ్ఞాలు చేసి వైదిక మతాభిమానిగా మనకు కనిపించినప్పటికినీ తాను మహాయాన బౌద్ధ ఆచార్య నాగార్జునుడికి నాగార్జున కొండ వద్ద పారావత విహారాన్ని నిర్మించాడు. ఇక్కడున్న నాగార్జునుడు అనేక బౌద్ధ గ్రంథాలను సంస్కృతంలో రాసాడు. ఇండియన్ ఐన్‌స్టీన్ బిరుదు పొందాడు. దక్షిణాదిన రాయబడిన మొదటి రాజనీతి గ్రంథం సుహృల్లేఖను కూడా నాగార్జునుడే రాసాడు.

ఇంతవరకు మనం చెప్పుకున్నదాని సారాంశం ఏమంటే శాతవాహనులు బ్రాహ్మణులు. కనుక వారి పాలనలో మనకు లభించే బ్రాహ్మణ ప్రభావిత అంశాలు ఏవో గమనించాలి. అంతేకాదు, శాతవాహనులు బ్రాహ్మణులు అని చెప్పడానికి సమర్థించే అంశాలేవి? అని అడిగినపుడు పైన మనం చర్చించిన ప్రతి అంశం కూడా మీకు ఉపయోగపడేవే. దీనిని గమనించాలి. ఇలా ప్రతి టాపిక్‌కి కాన్సెప్ట్ చదివితే ఇప్పటి ప్రశ్నా పత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చును.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

గ్రూప్-2 మెయిన్స్

## ఎ.పి. ప్రి హిస్టరీ

**1. ఆంధ్ర ఆది మానవుడు ఏ నది పరిసర ప్రాంతాల్లో నివసించాడు?**
ఎ. కృష్ణలోయ బి. గోదావరి లోయ
సి. తుంగభద్రాలోయ డి. కృష్ణగోదావరి లోయలు

**2. స్వాతంత్రానికి పూర్వం చరిత్ర పూర్వ యుగపు పురావస్తు ఆవిష్కరణలు చేసిన వారిలో ఎక్కువగా ఎవరున్నారు?**
ఎ. జియాలజిస్టులు బి. సివిల్ సర్వెంట్లు
సి. మిషనరీలు డి. పై వారందరూ

**3. ప్రీ హిస్టరీ పీరియడ్‌లో అత్యధిక ఆవిష్కరణలు జరిపిన మొదటి జియో ఆర్కియాలజిస్ట్ ఎవరు?**
ఎ. రాబర్ట్ బ్రూస్ ఫుటే బి. హెన్రీ ఫూటే
సి. బర్కిట్ డి. కమీ యాడే

**4. దిగువ పాత రాతి యుగానికి చెందిన ప్రధాన పనిముట్లు ఏవి?**
ఎ. చేతి గొడ్డలి బి. గులకరాళ్ళు పరికరాలు
సి. మాంసాన్ని కోసే సన్నని రాతి పరికరాలు
డి. పైవన్నీ

**5. ప్రాచీన ప్రీ హిస్టరీకి చెందిన ప్రధాన ఆధారం ఏది?**
ఎ.కృష్ణా లోయలో బయల్పడిన మానవుని అస్తిపంజరాలు
బి. త్రవ్వకాలలో బయల్పడిన బూడిద దిబ్బలు
సి. త్రవ్వకాల్లో బయల్పడిన శిలాజాలు
డి. కర్నూలు గుహల్లో ఆది మానవుడు గీసిన రాతి వర్ణ చిత్రాలు

**6. మధ్యరాతి యుగానికి చెందిన ఆదిమానవుడు పరికరాలు ఏవి?**
ఎ. రాతిపెచ్చులు బి. రాతి బ్లేడులు
సి. గులకరాళ్ళు డి. రాతిపెచ్చులు, బ్లేడులు

**7. మధ్యరాతి యుగానికి చెందిన ఆనవాళ్ళు ఏవి?**
ఎ. చిన్నరాతి పరికరాలు, మైక్రోలిత్స్
బి. గులకరాళ్ళు
సి. మధ్యస్థ పరిమాణ సాధనాలు
డి. రాతి కొడవళ్ళు

**8. మధ్యరాతి యుగానికి చెందిన పనిముట్లు ఆయుధాలను తయారీకి వాడిన రాయి ఏది?**
ఎ. క్వార్ట్జ బి. చెర్ట్
సి. జాస్పర్ డి. ఏ మరియు బి

**9. మెగాలితిక్ పిరియడ్ నాటి రాళ్ళు అతి చిన్నవిగా మరియు తేజోవంతంగా ఉండటానికి కారణం ఏమిటి?**
ఎ. ఆదిమానవులులో పెరిగిన వివేకం
బి. అతనికి దొరికిన పరికరాలు
సి. సాంకేతికపరంగా అభివృద్ధి చెందాడు
డి. పైవేవీ కావు

**10. ఈ క్రింది వానిలో నవీన రాతియుగపు ముఖ్య ప్రదేశం ఏది?**
ఎ. బేతంచెర్ల బి. చేజర్ల
సి. నల్లచెర్ల డి. నాగార్జునకొండ

**11. అక్షునది తీరాన ఆంధ్రులు నివసించినట్టు మనకు తెలియజేసే ప్రధాన ఆధారం ఏది?**
ఎ. పురాణాలు బి. శ్రీమద్ రామాయణం
సి. ఉత్తర రామాయణం డి. బౌద్ధ సారస్వతం

**12. శ్రీరాముడు సీత సమేతంగా లక్ష్మణుడితో సహా దండకారణ్యంలోని పంచవటి వద్దకు వనవాసానికి వచ్చారు. ఈ పంచవటి గోదావరి నదీ తీరాన శబరి నది ఒడ్డున ఉన్నది. ఇక్కడే భక్తశబరి తన యొక్క పండ్లను శ్రీరాముడికి సమర్పించుకున్నది భక్తి ప్రపత్తులతో. కాగా ఈ విషయం చెప్పిన సాహిత్యం ఏది?**
ఎ. వాల్మీకి రామాయణం
బి. వశిష్ట రామాయణం
సి. గోన బుద్దారెడ్డి రాసిన రంగనాథ రామాయణం
డి. రామాయణ కల్పవృక్షం

**13. శాతవాహనుల కాలం నాటి పండితులు గుర్తించిన భాషలలో ఇది లేదు.?**
ఎ. ప్రాకృత భాష
బి. మహారాష్ట్ర ప్రాకృత భాష
సి. పైశాచిక ప్రాకృత భాష డి. అపభ్రంశ భాష

**14. నౌకా యానానికి సంబంధించిన నౌకలు ముద్రించి ఉన్న నాణెములను మొట్టమొదటగా ముదిరించిన శాతవాహన రాజు ఎవరు?**
ఎ. వాశిష్టిపుత్ర ద్వితీయ శాతకర్ణి
బి. యజ్ఞశ్రీ శాతకర్ణి సి. మొదటి కృష్ణ
డి. ఘటోత్కచుడు

**15. మహాయాన బౌద్ధానికి మొదటి ప్రచారకర్త అయిన ఆచార్య నాగార్జునుడికి నాగార్జున కొండ వద్ద పర్వతంపై పరవత విహారం నిర్మించి ఇచ్చిన శాతవాహన రాజు ఎవరు?**
ఎ. మూడవ పూలమావి
బి. శాతకర్ణి యజ్ఞశ్రీ సి. రెండవ పూలమావి
డి. రెండవ శాతకర్ణి

**16. మెగా లితిక్ కల్చర్ లేదా బృహత్ శిలాయుగం కాలంనాటి నివాసాల నిర్మాణాలలో సరి కానిది గుర్తించండి?**
ఎ. ఒకే ప్రణాళికతో కూడిన అండాకారపు, వృత్తాకారపు, దీర్ఘచతురస్రాకారంలో నిర్మించిన ఇండ్లు.
బి. బంకమట్టితో నిర్మాణం చేసిన గోడలు కలిగిన ఇండ్లు
సి. బంకమన్నుతో అలికిన అంతస్తుల ఇండ్లు
డి. కలప స్తంభాల మద్ధతుతో గడ్డితో నేసిన పూరి కప్పులు తో కూడిన ఇండ్లు.

**జవాబులు :**
1)డి, 2)డి, 3)ఎ, 4)డి, 5)బి, 6)డి, 7)ఎ, 8)డి, 9)సి, 10)డి 11)ఎ, 12)ఎ, 13)డి, 14)ఎ, 15)బి 16)సి

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**భారతరత్న ప్రదానం**


- మార్చి 30వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కర్పూరీ ఠాకూర్, దేశ మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు మరణానంతరం ప్రకటించిన దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డులను ప్రదానం చేశారు.



- ఈ కార్యక్రమంలో దివంగత కర్పూరీ ఠాకూర్ కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్ , పీవీ నరసింహారావు తనయుడు పీవీ ప్రభాకర్ రావు, చౌదరి చరణ్‌సింగ్ మనవడు జయంత్ చౌదరి భారతరత్నను అందుకున్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు ప్రకటించిన భారతరత్న అవార్డు రాష్ట్రపతి ముర్ము నుంచి ఆయన కుమార్తె నిత్యారావు అందుకున్నారు.
- భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి మార్చి 31న భారతరత్న అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి అందజేశారు. (అద్వానీ ఆరోగ్యం, వృద్ధాప్యం వంటి కారణాల వల్ల ఆయనకు ఇంట్లో అందజేశారు) అద్వానీ ఇంట్లో జరిగిన ఈ సత్కారానికి ప్రభుత్వం తరుపున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా వంటి ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అద్వానీని భారతరత్న అవార్డుతో సత్కరించేటపుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూర్చుని ఉండటం వివాదాస్పదమైంది.

**17వ లోక్‌సభలో 92,271 ప్రశ్నలు**

- 17వ లోక్‌సభ 2019- 24 వరకూ ఐదేళ్ల పదవీ కాలంలో లోక్‌సభకు సంబంధించిన ఆసక్తికర సమాచారాన్ని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా వెల్లడించింది. ఈ ఐదేళ్ల పదవీ కాలంలో దిగువ సభ మొత్తం 15 సమావేశాలను నిర్వహించినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తెలిపింది. సగటున ఏడాదికి 55 రోజులు ఈ సమావేశాలు జరిగినట్లు పేర్కొంది.
- ఈ ఐదేళ్లలో మొత్తం 505 మంది ఎంపీలు




సుమారుగా 92,271 ప్రశ్నలు అడిగారు. ఒక్కో సభ్యుడు సగటున 315 ప్రశ్నలు అడిగినట్లు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తెలిపింది. ఈ ఐదేళ్లలో లోక్‌సభలో అధిక ప్రశ్నలు వేసిన ఎంపీల్లో బీజేపీ నేతలు అగ్రస్థానంలో ఉన్నారు.

**17వ లోక్‌సభలో అత్యధిక ప్రశ్నలు అడిగిన టాప్ 10 పార్లమెంటేరియన్లు..**

- సుకాంత మజుందార్ (బీజేపీ) - బాలూర్‌ఘాట్ నియోజకవర్గం - 596 ప్రశ్నలు
- సుధీర్ గుప్తా (బీజేపీ) -మందసౌర్ నియోజకవర్గం - 586 ప్రశ్నలు
- బిద్యుత్ బరన్ మహతో (బీజేపీ) -జంషెడ్‌పూర్ నియోజకవర్గం - 580 ప్రశ్నలు
- శ్రీరంగ్ అప్ప బర్నే (శివసేన)- మావల్ నియోజకవర్గం -579 ప్రశ్నలు
- సుప్రియా సూలే (నేషనల్ కాంగ్రెస్ పార్టీ) - బారామతి నియోజకవర్గం - 577 ప్రశ్నలు
- అమోల్ రాంసింగ్ కోల్హే (నేషనల్ కాంగ్రెస్ పార్టీ) - షిరూర్ నియోజకవర్గం - 570 ప్రశ్నలు
- సుభాష్ రాంరావ్ భామ్రే (బిజెపి) - ధూలే నియోజకవర్గం - 556 ప్రశ్నలు
- కుల్దీప్ రాయ్ శర్మ (కాంగ్రెస్ పార్టీ) -అండమాన్ మరియు నికోబార్ దీవుల నియోజకవర్గం -555 ప్రశ్నలు
- సంజయ్ సదాశివరావు మాండ్లి క్ (శివసేన) - కొల్హాపూర్ నియోజకవర్గం -553 ప్రశ్నలు
- గజానన్ చంద్రకాంత్ కీర్తికర్ (శివసేన)- ముంబై- నార్త్-వెస్ట్ నియోజకవర్గం - 531 ప్రశ్నలు

**తగ్గిపోతున్న జాతీయ పార్టీల సంఖ్య**

- రానురాను జాతీయ పార్టీల సంఖ్య తగ్గిపోతున్నది. దేశంలో తొలి లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడు 14 జాతీయ పార్టీలున్నాయి. అనంతరం 70 ఏళ్లలో ఈ సంఖ్య 6కు పడిపోయింది. అయితే రాజకీయ పార్టీల సంఖ్య మాత్రం పెరుగుతోంది. 1951లో జరిగిన మొదటి లోక్‌సభ ఎన్నికల్లో 53 రాజకీయ పార్టీలు పోటీ చేశాయి (ఇందులో 14 పార్టీలను జాతీయ పార్టీలుగా గుర్తిం చారు) ప్రస్తుతం ఆ సంఖ్య 2,500కుపైగా ఉన్నది.
- ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ప్రచురించిన 'లీప్ ఆఫ్ ఫెయిత్' పుస్తకం ప్రకారం 1953 కు ముందు 14 పార్టీలకు మాత్రమే జాతీయ హోదా ఇవ్వాలని నిర్ణయించారు. అయితే 1953 ఎన్నికల తర్వాత కేవలం నాలుగు పార్టీలైన కాంగ్రెస్, ప్రజా సోషలిస్ట్ పార్టీ (సోషలిస్ట్ పార్టీ, కిసాన్ మజ్దూర్ పార్టీల విలీనంతో ఏర్పడిన పార్టీ), సీపీఐ, జనసంఘ్ మాత్రమే జాతీయ పార్టీ హోదా దక్కించుకున్నాయి.
- 1957లో రెండో లోక్‌సభ ఎన్నికల నాటికి దేశంలోని రాజకీయ పార్టీల సంఖ్య 15కు తగ్గింది. ఇందులో నాలుగు జాతీయ పార్టీలు పోటీలో నిలిచాయి. 1962లో జరిగిన మూడో లోక్‌సభ ఎన్నికల్లో 27 పార్టీలు పోటీ పడ్డాయి. సోషలిస్ట్ (ఎస్‌వోసీ), స్వతంత్ర (ఎస్‌డబ్ల్యూఏ) పార్టీలు ఎన్నికల బరిలో నిలువడంతో జాతీయ పార్టీల సంఖ్య ఆరుకు పెరిగింది.
- 1992 లోక్‌సభ ఎన్నికల వరకు ప్రధానంగా ఏడు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం, జనతాదళ్ (జేడీ), జనతా పార్టీ (జేపీ), లోక్‌దళ్ పోటీలో ఉన్నాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో 209 పార్టీలు పాల్గొన్నాయి. ఇందులో కాంగ్రెస్ (ఐఎన్‌సీ), ఆల్ ఇందిరా కాంగ్రెస్ (తివారీ), బీజేపీ, సీపీఐ, సీపీఎం, జనతాదళ్, జనతా పార్టీ, సమతా పార్టీ వంటి ఎనిమిది జాతీయ పార్టీలున్నాయి.
- 1998 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, జనతాదళ్, సీపీఐ, సీపీఎం, సమతా వంటి ఏడు జాతీయ పార్టీలతో సహా 176 రాజకీయ పార్టీలు పాల్గొన్నాయి. 1999లో కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, జనతాదళ్ (సెక్యులర్), జనతాదళ్ (యునైటెడ్) వంటి ఏడు జాతీయ పార్టీలతో సహా 160 రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలో నిలిచాయి.
- 2016లో ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ (ఏఐటీసీ) జాతీయ పార్టీగా గుర్తింపు పొందింది. దీంతో 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, ఎన్సీపీ, ఏఐటీసీ వంటి ఏడు జాతీయ పార్టీలతో సహా మొత్తం 674 పార్టీలు పోటీ చేశాయి. అయితే ఎన్నికల తర్వాత తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) జాతీయ పార్టీ హోదాను కోల్పోయాయి.
- 2023లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ను జాతీయ పార్టీగా ఎన్నికల సంఘం (ఈసీ) గుర్తించింది. దీంతో ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), సీపీఐ(ఎం), నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్పీపీ), ఆప్‌తో కలిపి ఆరు జాతీయ పార్టీలు ఉన్నాయి. ఐతే దేశంలో మొత్తం రాజకీయ పార్టీల సంఖ్య 2,500కు పైగా ఉన్నది.

**జాతీయ పార్టీ హోదా పొందాలంటే.....**

- నిబంధనల ప్రకారం జాతీయ పార్టీ హోదా పొందడానికి ఒక రాజకీయ పార్టీ కనీసం మూడు వేర్వేరు రాష్ట్రాల నుంచి లోక్‌సభ మొత్తం సీట్లలో కనీసం రెండు శాతం గెలవాలి. లేదా నాలుగు లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో కనీసం 6% ఓట్లు సాధిం చాలి. లేదా 4రాష్ట్రాల్లో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందాలి.

**'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024'**

- భారత్‌లోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది యువతేనని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో) పేర్కొంది. 2022లో భారత్‌లోని మొత్తం నిరుద్యోగ జనాభాలో యువత 83 శాతం మంది ఉన్నారని తెలిపింది. ఐఎల్‌వో, ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డీ) సంయుక్తంగా రూపొందించిన 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024'లో ఈ వివరాలు పేర్కొన్నారు.
- నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువకులు 2000లో 54.2 శాతం మంది ఉండగా, 2022లో ఇది 65.7 శాతానికి పెరిగినట్లు ఈ నివేదిక పేర్కొంది. అలాగే చదువుకున్న నిరుద్యోగుల్లో పురుషుల (62.2 శాతం) కంటే స్త్రీలు (76.7 శాతం) ఎక్కువగా ఉన్నారు. భారత్‌లోని పట్టణ ప్రాంత యువ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కేంద్రీకృతమైందని ఈ రిపోర్ట్ పేర్కొంది. 2000 నుంచి 2019 వరకు యువకుల ఉపాధి, ఉపాధి పెరుగుదల తక్కువగా కనిపించింది. కరోనా మహమ్మారి దీనికి కారణమని అంచనా వేశారు.
- మరో దశాబ్దంలో భారత్‌లో యువ శ్రామిక శక్తి 7-8 మిలియన్లు (70-80 లక్షలు) చేరుకుంటుందని ఈ అధ్యయనం తెలిపింది. ఈ నేపథ్యంలో ఐదు కీలక విధాన రంగాలపై దృష్టిసారించాలని పేర్కొంది. ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం, ఉపాధి నాణ్యతను మెరుగుపరచడం, కార్మిక మార్కెట్‌లో అసమానతలను పరిష్కరించడం, క్రియాశీల కార్మిక మార్కెట్‌తో పాటు లేబర్ మార్కెట్ నైపుణ్యాలు, విధానాలు బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించింది.

**కస్టడీలోనే కేజ్రీవాల్ ....**

- ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21 రాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం చేసి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ అవినీతి కేసులో అరెస్టవటం సంచలనం సృష్టించింది. మద్యం కుంభకోణంలో కేసులో




అరెస్టైన దిల్లీ సీఎం కేజ్రీవాల్ నిర్బంధం నుంచే ప్రభుత్వాన్ని నడుపుతున్నారు.

**మద్యం కుంభకోణం వివరాలు**

- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం కొత్త మద్యం విధానం తీసుకొచ్చింది. ఆ విధానంలో అవకతవకలు జరిగాయని, నచ్చినవారికే మద్యం దుకాణాలు కేటాయించారని, రూ.వందల కోట్లు చేతులు మారాయని ప్రధానంగా ఆరోపణలు వినిపించాయి. ఈ కేసులో తెలుగు రాష్ట్రాల వ్యక్తులతో పాటు పలువురు ప్రముఖులు భాగస్వాములుగా ఉన్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో తేలింది. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో మద్యం విధానం తీసుకురావడంతో అతడిని ప్రధాన సూత్రధారిగా ఈడీ గుర్తించింది.
- మద్యం కుంభకోణం కేసులో ఆప్ సీనియర్ నాయకుడు, ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా మొదటగా అరెస్ట్ ఆయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ప్రముఖులతో పాటు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేశారు.
- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై ప్రతిపక్ష పార్టీలు నిరసన తెలిపాయి. జర్మనీ, అమెరికాతో పాటు ఐక్యరాజ్య సమితి స్పందించాయి. ఐతే ఇది పూర్తిగా దేశ అంతర్గత విషయమని, దేశ సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, ఈ విషయంలో ఇతర దేశాల జోక్యాన్ని ఏమాత్రం ఆమోదించబోమని కేంద్రం తేల్చి చెప్పింది. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు ఇక్కడి చట్టాల ప్రకారమే నడుచుకుంటాయని స్పష్టంచేస్తూ అమెరికా దౌత్యవేత్తకు సమన్లు కూడా జారీ చేసింది.

**తోషాఖానా కేసులో ఇమ్రాన్ శిక్ష రద్దు**

- తోషాఖానా కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీకి 14 ఏళ్ల జైలుశిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు రద్దు చేసింది. జనవరి



31వ తేదీన ఇస్లామాబాద్ అకౌంటబులిటీ కోర్టు ఆ ఇద్దరికీ శిక్షను వేసింది. ఆ తీర్పు ప్రకారం ఇమ్రాన్, ఆయన భార్య బుష్రాలు పదేళ్ల పాటు రాజకీయాలకు దూరం అయ్యారు. ఈ కేసులో తదుపరి విచారణ ఈద్ వేడుకల తర్వాత ఉంటుందని ఇస్లామాబాద్ చీఫ్ జస్టిస్ ఆమిర్ ఫారూక్ తెలిపారు.

సూర్య
బుధవారం 3 ఏప్రిల్ 2024

# GENERAL ENGLISH for All Competitive Exams

# Articles

Articles అనేది English grammar లో అతిచిన్న topic. అయితే దీని importance మాత్రం ఎక్కువగా ఉంది.

దాదాపు అన్ని రాష్ట్ర, జాతీయ, స్థాయిల్లో జరిగే పోటీ పరీక్షలయిన Civil Services(IAS) , Group I, RRB, P.O's, I.C & T, BEd, Constable Department exams లలో Articles పై ప్రశ్నలు వస్తున్నాయి. ఈ Topic పై పూర్తి అవగాహన కోసం వివరణ తెలుగులో ఇస్తున్నాం.

A' or 'An' and 'The' లను Articles అంటారు. వీటిని 2 విధాలుగా విభజించవచ్చు.

1) Indefinite Article
2) Definite Article

**Indefinite Articles :** ఏ articles అయితే sentence లో subject గురించి ఖచ్చితమైన సమాచారం (exact information) ఇస్తుందో అటువంటి Article ను Indefinite article అంటారు.

[An article which tells the exact information about the subject in a sentence, then it is called indefinite article]

See the following example

∗ A girl is going on the road.
A girl = any girl
. పై sentence లో a girl అంటే ఏ girl ?
ఏ girl అవ్వొచ్చు. పలానా caste girl, పలానా class girl, పలానా age girl అనే విషయాలను తెలియజేయదు. కాబట్టి a అనేది Indefinite information ఇస్తుండడం చేత a ని indefinite article అంటారు.

∗ She is asking an umbrella
an umbrealla = any Umbrella
Note : ఇక్కడ an Umbreaila అంటే any umbrella

**Usages**

1. In the meaning of 'one cone' అనే అర్థంలో
   Eg : I want a cellphone
   a cellphone = one cell phone
2. In the meaning of 'per' ('per' అనే అర్థంలో)
   Eg : My wife draws in 10,000 amont a month = per month
3. In the meaning of 'all (all అనే అర్థంలో)
   Eg : A cow is a domestic animal
   A cow = All cows
4. In the meaning of 'single' (single అనే అర్థంలో)
   Eg: She didn't speak a word in the Meeting
   a word = single word
5. To denote professions ( వృత్తులు )
   Eg :She is a nurse
   He is an engineer
   Murali is a lawyer
6. In the meaing of 'any' ('any అనే అర్థంలో)
   Eg : Send here a student
   a student = any student
7. In comparisions (పోల్చుట )
   case - I

∗ ఒక సాదారణ వ్యక్తి/స్థలం ను already ఒక రంగం లో known అయినా మరొక వ్యక్తి /స్థలంతో పోల్చే సందర్భం లో a ఉపయోగిస్తాం.

∗ He is a sachin of my village

Note :

∗ అతను cricket బాగా ఆడతాడు అని అర్థం. కానీ అతని పేరు sachin కాదు.

∗ She is an Iswaryarai of my college

Note :ఆమె beautiful గా ఉంటుంది అని అర్థం. కానీ ఆమే పేరు Iswarya Rai కాదు.

**Case - II**

∗ Person ఒక్కడే professions రెండు (వ్యక్తి ఒక్కడే వ్యవహారాలు రెండు)
Eg : He is a better teacher than clerk
Note ; అతను clerk కంటే teacher గా గుర్తింపు పొందాడు.

∗ He is a better singer than dancer
Note : అతను dancer కంటే singer గా గుర్తింపు పొందాడు.

**8. In Exclamatory Sentences**
Eg : What a beautiful girl !
What an idea it is !
What a shame it is !
What an idiot You are !


**9. To denote unknown persons.**
(అపరిచిత వ్యక్తుల గురించి చెప్పే సందర్భంలో)
Eg : Mr. John came for you
(Speaker knows John)
Note : John నీ కోసం వచ్చాడు

∗ A. Mr. John came for you
(Speaker doesn't know john)
Note : John అనే పేరుగల వ్యక్తి నీకోసం వచ్చాడు.

**10.Before 'Few, little' iu the meaning of some'**

few (-) a few (+)
little ఏమీలేదు a little Some
Nothing కొన్ని కొంచెం, కొంత
Eg :Few students - No students
( ఎవరూ హాజర్ కాలేదు)

∗ A few students attended the party
A few students - some students (కొంత మంది హాజరయ్యారు)




**'An, 'A' ఎక్కడ ఉపయోగించాలి ?**

. An - అ ........... అ :
A - క ........... క్ష

Note :

1) ఏదైనా ఒక పదంలోని మొట్ట మొదటి అక్షరం అ నుండి అ: వరకూ సంబందించినదైతే 'an' వస్తుంది. మరియు క నుండి క్ష వరకూ సంబందించినట్టైతే 'a' వస్తుంది.

.∗ క్రింది అక్షరాలను గమనించింది.

a **ba**naba ( బ)
a **ce**llphone (సె)
a **pen** stand (పె)
an **pr**ess conference ( పె)
**an** **A**merican ( అ)
an **O**nion ( ఆ )
an **i**nk pillar (ఇ)
an **e**agle ( ఈ)
an **I**ce cream (ఐ)
an **O**wl ( ఔ )
an **An**gloindian (ఆ)
an **I**ndian (ఇ)
an **h**our (అ)
an **h**onour ( ఆ)
an **ho**nest man ( ఆ)
an x ( ఎ )
an L plate ( ఎల్ )
an **W**atch ( వా)
an **i**dea ( ఐ )
a good idea (గు)

L = el ఎల్ (not yal)
M = em ఎమ్ ( not yam)
N = en ఎన్ ( not yan)
R = ar ఆర్
S = es ఎస్ ( not yas)
H= eh ఎచ్ ( not yah)
x= ex ఎక్స్ ( not yax)

an LLB student
an MA/Mcom /Msc / MBA MCA / MBBS / M tech/ student
an NRI student
an RMP doctor
an SI student
an HMT watch
an x - ray
an MLA / MRO/ MP/
a MPTC
a ZPTC
a University యూ
a Union
a Unit
a European
a Usefulman
a Unity
a Unique person
a one rupee note
a one rupee coin
a one month programme
a one legged person.

**Definite article :** The article which tells the exact information about the subject in a sentence is called definite article.'

Eg : The

Usages (The ని ఎక్కడెక్కడ ఉపయోగించవచ్చు)

∗ Before the names of

1) Rivers నదులు : The Ganga, The godavari
2) Seas (సముద్రాలు) : The Bluesea, The Red sea
3) Oeccans మహాసముద్రాలు : The pacific Ocean,The indian Ocean
4) Ranges of mountainంపర్వత శ్రేణులు :
Eg : The himalayas,The alfs
5) Canals (కాలువలు) : The panama canal,The suez canal
6) Caves ( గుహాలు) : The Ajantha & Ellora caves
7) Lakes (సరస్సులు) : The pulicot lake, The kollerulake
8) Water falls (జలపాతాలు : The kuntala water falls
The Anjil water falls
9) Deserts( ఎడారులు ): The sahara desert, The Atakama desert
10) Islands (ద్వీపాలు) : The west indies, The Greenlands
11) Before the names of unique objects planets
In the universe

∗ విశ్వంలో ప్రత్యేకమైన Objects మరియు గ్రహాల పేర్లముందు)
Eg: The sun, The moon, The sky , The earth

∗ The sun risees in the East

∗ The earth revolves round the sun

**12.Before the names of Directions** (దిక్కులు)
Eg : The East, The West, The North, The West

**13.Before The names of surnames** (వంశం పేర్లు)
Eg: The tatas, the Birlas, the Gandhies

∗ The Tagores are respected
I was invited by The Tatas

**14.Before the names of designations / Positions/Posts**
Eg : The CM, The PM The director, the Chairman
Who is the CM of AP
I want to meet .... chairman of the company

**15.Before the names of ordinal numbers.**
Eg : The first, the second, the third.

∗ I got the first rank of the class
Did your brother get the second rank ?

**16.Be fore the names of superlative degress**
Eg : The tallest, the biggest, the shortest
The most beautiful, the best

∗ Arun is the Tallest hero in in the telugu industry

∗ Janaki is the most beautiful girl of all girls

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



# విద్య, ఉద్యోగ సమాచారం



**స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌లో 966 జూనియర్ ఇంజినీర్ పోస్టులు**

సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, నేషనల్ టెక్నికల్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, సెంట్రల్ వాటర్ కమిషన్ తదితర విభాగాలలో జూనియర్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి కేంద్ర ప్రభుత్వ సంస్థ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిప్లొమా లేదా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. పేపర్-1, పేపర్-2 రాత పరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా ఎంపిక ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కాగా మార్చి 28 నుంచి ఏప్రిల్ 18 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం పోస్టులు : 966
పోస్టులు : జూనియర్ ఇంజనీర్
విభాగాలు : సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, నేషనల్ టెక్నికల్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, సెంట్రల్ వాటర్ కమిషన్ తదితరాలు.
అర్హతలు: డిప్లొమా లేదా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.
వయస్సు : సీపీడబ్ల్యూడీ విభాగం పోస్టులకు- 32 ఏళ్లు, ఇతర పోస్టులకు 30 ఏళ్లు మించ కూడదు.
జీతం: రూ.35,400-రూ.1,12,400 వరకు ఉంటుంది.
ఎంపిక: పేపర్-1, పేపర్-2 రాత పరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా ఎంపిక చేస్తారు.
Paper I Exam: Subjects:
General Intelligence & Reasoning
General Awareness
Part-A: General Engineering (Civil & Structural) OR Part-B: General Engineering (Electrical) OR Part-B: General Engineering (Mechanical)
Total Questions: 200, Maximum Marks: 200
Duration: 2 hours
Negative Marking: ¼ mark will be deducted for incorrect response.
Paper II Exam:Subjects:
Part-A: General Engineering (Civil & Structural) OR Part-B: General Engineering (Electrical) OR Part-B: General Engineering (Mechanical): 100 questions, 300 marks
Total Questions: 100, Maximum Marks: 300
Duration: 2 hours
Negative Marking: For each incorrect response 1 mark will be deducted.
తెలంగాణలో పరీక్షకేంద్రాలు: హైదరాబాద్, కరీంనగర్, వరంగల్.
ఏపీలో పరీక్షకేంద్రాలు: చీరాల,గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, కర్నూలు,రాజమండ్రి,తిరుపతి, విజయవాడ,విశాఖపట్నం, విజయనగరం
దరఖాస్తు ఫీజు: రూ.100
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 18
వెబ్‌సైట్ : https://ssc.nic.in/

**యూజీ కోర్సులకు కామన్ కౌన్సెలింగ్!**

ఇంజినీరింగ్ కోర్సులకు కామన్ కౌన్సెలింగ్ నిర్వహించినట్లుగానే సీయూఈటీ స్కోర్ ఆధారంగా వివిధ వర్సిటీల్లోని అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు కామన్ కౌన్సెలింగ్‌ను చేపట్టే అంశాన్ని యూజీసీ పరిశీలిస్తున్నది. దీనిపై దేశంలోని వివిధ వర్సిటీల అధికారులతో ఓ కమిటీని ఏర్పాటుచేసినట్టు యూజీసీ వర్గాలు తెలిపాయి. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా తొలుత దీనిని ఐదు వర్సిటీల్లో చేపట్టే ఆలోచన ఉందని, ఎప్పట్నుంచి అమల్లోకి వస్తుందన్నది కమిటీ నిర్ణయిస్తుందని పేర్కొన్నాయి. 'ప్రస్తుతం వివిధ వర్సిటీల్లో యూజీ కోర్సుల కౌన్సెలింగ్ వేరు వేరుగా ఉంది. దీని స్థానంలో సింగిల్ విండో విధానం తీసుకురావాలని ఆలోచిస్తున్నారు. దీనితో ఒకే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వివిధ వర్సిటీలకు దరఖాస్తులు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర వర్సిటీల్లో యూజీ కోర్సుల అడ్మిషన్లకు 'సీయూఈటీ' స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు.

**బీసీసీఎల్‌లో మెడికల్ స్పెషలిస్ట్ పోస్టులు**

జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ అండ్ అబ్‌స్టెట్రిషియన్, ఆర్థోపెడిషియన్, పీడియాట్రిషియన్, సైకియాట్రిస్ట్, పాథాలజిస్ట్, డెర్మటాలజిస్ట్ తదితర విభాగాలలో సీనియర్ మెడికల్ స్పెషలిస్ట్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి కోల్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన జార్ఖండ్‌లోని భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్) ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభంకాగా.. ఏప్రిల్ 11 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం పోస్టులు : 37
అర్హతలు : సంబంధిత విభాగాల్లో ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
విభాగాలు: జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ అండ్ అబ్‌స్టెట్రిషియన్, ఆర్థోపెడిషియన్, పీడియాట్రిషియన్, సైకియాట్రిస్ట్, పాథాలజిస్ట్, డెర్మటాలజిస్ట్ తదితరాలు.
వయస్సు : పోస్టులను బట్టి 35 నుంచి 42 ఏండ్ల మధ్య ఉండాలి.
జీతం: పోస్టులను బట్టి రూ. 60,000 నుంచి రూ. 2,00,000.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా.
చిరునామా: డిప్యూటీ GM/HOD (EE), భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్., ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ దగ్గర, కళ్యాణ్ భవన్, కళ్యాణ్ నగర్, ధన్‌బాద్, జార్ఖండ్.
దరఖాస్తు చివరి తేదీ: ఏప్రిల్ 11,2024
వెబ్‌సైట్ : https://bccl.in/




**కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో 147 స్పెషలిస్ట్, సైంటిస్ట్ పోస్టులు**

మెకానికల్, ఫిజికల్ ఆంత్రోపాలజీ, అనస్థీషియాలజీ, నియోనాటాలజీ, న్యూరాలజీ, ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్ తదితర విభాగాలలో సైంటిస్ట్-బి, ఆంత్రోపాలజిస్ట్, స్పెషలిస్ట్ గ్రేడ్-III, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. దరఖాస్తు ప్రక్రియ మార్చి 23 నుంచి మొదలుకాగా.. ఏప్రిల్ 11 వరకు అప్లయ్ చేసుకోవచ్చు. రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ తదితరాల ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

మొత్తం పోస్టులు : 147
విభాగాలు : మెకానికల్, ఫిజికల్ ఆంత్రోపాలజీ, అనస్థీషియాలజీ, నియోనాటాలజీ, న్యూరాలజీ, ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్ తదితరాలు.
అర్హతలు : సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
ఎంపిక : రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ
దరఖాస్తు ప్రారంభ తేదీ : మార్చి 23
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 11
వెబ్‌సైట్ : upsc.gov.in

**కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు షెడ్యూల్..**

2024-25 ఏడాదికి గాను ఒకటో తరగతిలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల చేశారు. ఒక్కసారి ప్రవేశం లభిస్తే 11వ తరగతి వరకు చదవవచ్చు. ఒకటో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభమైంది. ఏప్రిల్ 15 సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకటో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే చిన్నారుల వయసు మార్చి 31 నాటికి ఆరేళ్లు పూర్తి కావాల్సి ఉంటుంది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి వారి వారి ప్రయారిటీ ఆధారంగా సీట్లను కేటాయిస్తారు. వీటిలో మొదటగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానికులు ఇలా ప్రయారిటీలను నిర్ణయిస్తారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి తొలి ప్రొవిజనల్ లిస్ట్‌ను ఏప్రిల్ 19న విడుదల చేస్తారు. మొదటి లిస్ట్ ఆధారంగా మిగిలిన ఖాళీలను బట్టి రెండో ప్రొవిజనల్ జాబితాను ఏప్రిల్ 29న, మూడో ప్రొవిజనల్ జాబితాను మే 8న విడుదల చేయనున్నారు.

**ఓపెన్ స్కూల్ బీఈడీ కోర్సులకు టెట్, డీఎస్సీకి అర్హత లేదు**

ఓపెన్ స్కూల్ విధానంలో బీఈడీ కోర్సులు చేసిన వారికి ఉపాధ్యాయ నియామక పరీక్ష రాసే అవకాశం ఉండదని అధికారవర్గాలు స్పష్టం చేశాయి. వీళ్లు గతంలో నిర్వహించిన టెట్ పరీక్షల్లో అర్హత సాధించినప్పటికీ డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవడానికి అనుమతి నిరాకరించాలని నిర్ణయించారు. తాజాగా జరిగిన విద్యాశాఖ సమీక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వనున్నారు. విద్యాశాఖ తాజా నిర్ణయంతో దాదాపు 25 వేల మంది అభ్యర్థులు డీఎస్సీకి దూరమయ్యే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ గతంలో ఇంటర్ ఉత్తీర్ణత పొందిన వారికి డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కింద సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించింది. వీటిని రెగ్యులర్ డీఎడ్ కోర్సులతో సమానంగా భావిస్తారని అప్పట్లో ప్రచారం చేశారు. ఓపెన్ స్కూల్ అర్హతతో అభ్యర్థులు ఇంతకాలం రాష్ట్రంలో నిర్వహించిన టెట్ పరీక్షలకు పలుమార్లు హాజరయ్యారు కూడా. టెట్ దరఖాస్తు ఫాంలో అర్హత కాలంలో డీఎడ్‌కు బదులు 'ఇతరులు'అనే కాలంతో వీళ్లు దరఖాస్తు చేసుకునే వాళ్లు. కానీ ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరిలో



కీలక తీర్పు వెలువరించింది. రెగ్యులర్ డీఎడ్‌తో ఓపెన్ డీఎడ్ కోర్స్ సమానం కాదని స్పష్టం చేసింది.

**గత 3 నెలల్లో భర్తీ చేసిన ఉద్యోగాల్లో 4,590 పోస్టులు ఖాళీ!**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగాల్లో భారీగా బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోతున్నాయి. ఒకే సమయంలో భారీగా ఉద్యోగ ఖాళీలకు నోటిఫికేషన్లు, భర్తీ ప్రక్రియలు చేపడుతుండటంతో అర్హత ఉన్న అధిక మంది అన్ని పోస్టులకు దరఖాస్తు చేసుకుంటున్నారు. పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న చాలా మంది అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలకు ఎంపిక అవుతున్నారు. వాటిలో ఒక పోస్టును ఎంచుకోవడంతో మిగతా ఉద్యోగాలు ఖాళీగా మిగిలిపోతున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా గణనీయ సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ కాకుండానే మిగిలిపోతున్నాయి. ఉద్యోగ నియామక సంస్థల మధ్య సరైన సమన్వయం కొరవడడం, అన్ని కేటగిరీల్లో ఉద్యోగాల కౌన్సెలింగ్‌ను ఒకే సమయంలో నిర్వహించడం వంటివి కారణాల రీత్యా ఈ పరిస్థితి నెలకొంది. ఒకటికి మించి ఉద్యోగాలకు ఎంపికైనవారు ఒకటిని ఎంచుకుని మిగిలిన వాటిని వదులుకుంటే మెరిట్‌లో తర్వాత అభ్యర్థులకు ఆ పోస్టులను కేటాయించే పరిస్థితి (రిలిక్విష్ మెంట్) లేకపోవడం సమస్యకు ప్రధాన కారణం. ఇలా పలు కారణాలతో మిగిలిపోయిన పోస్టులకు మళ్లీ కొత్త నోటిఫికేషన్ జారీ ఇచ్చి భర్తీ చేపట్టాల్సి వస్తోంది. రాష్ట్రం లో ఇటీవల భర్తీ చేసిన గురుకుల టీచర్ పోస్టులు, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు, స్టాఫ్ నర్స్ పోస్టులు, మెడికల్ ఆఫీసర్ పోస్టులు వంటి పలు పోస్టుల్లో దాదాపు 10 శాతానికిపైగా ఇలా మిగిలిపోయాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు నెలల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో 33 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టింది. వీటిల్లో 4,590 ఉద్యోగాలు మిగిలిపోయాయి. గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు 8,820 ఉద్యోగాల భర్తీ చేపట్టగా వాటిల్లో 1,810 ఉద్యోగాలు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు 15,644 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపట్టగా.. అందులో దాదాపు 2వేల ఉద్యోగాలు మిగిలాయి. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పరిస్థితి కూడా ఇలాగే ఉంది. 7000 స్టాఫ్ నర్సు పోస్టుల్లో 1150 మెడికల్ ఆఫీసర్ ఉద్యోగాలను భర్తీ చేయాలి. వీటిల్లో కూడా 780ఉద్యోగాలు భర్తీకాకుండానే మిగిలిపోయాయి.

**తెలంగాణ టెట్ 2024కు**
**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం.**

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (మార్చి) 2024 నిర్వహణకు రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయగా మార్చి 27 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు లింక్ అందుబాటులోకి వచ్చింది. ఏప్రిల్ 10వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఉంది. ఇక మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షను నిర్వహిస్తారు. టెట్‌లో కనీస అర్హత మార్కులు సాధించిన వారు టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు అర్హులు. టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. టీఆర్‌టీలో 80 శాతం మార్కులకు పరీక్ష నిర్వహించి మిగిలిన 20 శాతం మార్కులను టెట్ నుంచి తీసుకుని తుది ర్యాంకు నిర్ణయిస్తారు.

టెట్ పరీక్ష మొత్తం 2 పేపర్లకు ఉంటుంది. పేపర్-1కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డీఈడీలో అర్హత సాధించి ఉండాలి. ఇంటర్‌లో జనరల్ అభ్యర్థులు 50 శాతం, ఇతరులు 45శాతం మార్కులు తప్పని సరిగా సాధించి ఉండాలి. టెట్ పేపర్-2కి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిగ్రీ, బీఈడీలో కనీస అర్హత మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. డిగ్రీలో జనరల్ అభ్యర్థులు 50శాతం, ఇతరులకు 45శాతం మార్కులు సాధించి ఉండాలి. ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. రెండు పేపర్లు రాస్తే రూ.2,000, మూడు పేపర్లకు రాస్తే రూ.3000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. టెట్ ఒక్కో పేపర్ 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. జనరల్ కేటగిరీలో 90 మార్కులు, బీసీలో 75మార్కులు, ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు 60 మార్కులు సాధిస్తే టెట్ అర్హత పొందొచ్చు. పేపర్-1 పరీక్ష ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు, పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు ఉంటుంది.

**ఏపీ డీఎస్సీ పరీక్షలు వాయిదా..**


ఏపీ డీఎస్సీ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఎన్నికల కోడ్ ఉండటంతో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని ఏపీ సీఈసీ ముఖేశ్‌కుమార్ మీనా ఆదేశించారు. అలాగే టెట్ ఫలితాలను కూడా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతనే ప్రకటించాలని సూచించారు.

# DSC/TET తెలుగు సాహిత్యం నమూనా ప్రశ్నలు

1. ఋషివంటి నన్నయ "రెండవ వాల్మీకి" అని పేర్కొన్న వారు?
   ఎ. తిక్కన బి. ఎఱ్ఱన
   సి. విశ్వనాధ డి. శ్రీనాథుడు
2. "వ్యాసభారతం" ఏ ప్రక్రియకు చెందినది?
   ఎ. పురాణ ప్రక్రియ బి. ఇతిహాస ప్రక్రియ
   సి. ప్రబంధ ప్రక్రియ డి. రామాయణ ప్రక్రియ
3. తెలుగులో మొదటి పురాణం ఏది?
   ఎ. బసవపురాణం బి. మార్కండేయ పురాణం
   సి. స్కంద పురాణం డి. ఏదీకాదు
4. "పురాణం పంచలక్షణమ్" అన్నదెవరు?
   ఎ. భామహుడు బి. ధనుంజయుడు
   సి. ఆనందవర్ధనుడు డి. అమర సింహుడు
5. ప్రబంధ కవుల్లో అందరికంటే అత్యధికంగా శబ్దాలంకారాలు చేసినవాడు?
   ఎ. భట్టుమూర్తి బి. అల్లసాని పెద్దన
   సి. తెనాలి రామకృష్ణుడు
   డి. ధూర్జటి
6. 'ఆంధ్రప్రబంధయుగం అలంకార ప్రస్థాన ప్రయోగం' అనే అంశంపై పరిశోధన చేసినవారు?
   ఎ. రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ
   బి. అట్లా వెంకటరామిరెడ్డి
   సి. పింగళి డి. శ్రీనాథుడు
7. మొట్టమొదటి నవలా రచయిత్రి ఎవరు?
   ఎ. శ్రీదేవి
   బి. ముప్పాళ్ల రంగనాయకమ్మ
   సి. జయంతి సూరమ్మ డి. ఓల్గా

## "తెలుగుదేశపు సుబ్రమణ్యభారతి"గా పేరొందినవారు ఎవరు?

8. ఉప్పల లక్ష్మణరావు గారు రచించిన "తొలిరాజకీయ నవల" ఏది?
   ఎ. వాడే – వీడు బి. అతడు – ఆమె
   సి. ప్రజల మనిషి డి. రాజశేఖర చరిత్ర
9. "కథానిక స్వరూప స్వభావాలు" రచయిత?
   ఎ. పోరంకి దక్షిణమూర్తి
   బి. కోడూరి శ్రీరామమూర్తి
   సి. చింతాదీక్షితులు డి. గురజాడ
10. "కథానిక" ప్రస్తావన ఉన్న ప్రాచీన గ్రంథం?
   ఎ. భాగవతం బి. సూతపురాణం
   సి. స్కాంద పురాణం డి. అగ్ని పురాణం
11. విమర్శ, హేళన, వ్యంగ్యం ద్వారా ఒక వ్యక్తిగాని, వ్యవస్థగాని విమర్శ చేయుట ఏ ప్రక్రియ?
   ఎ. పీఠిక బి. జీవిత చరిత్ర
   సి. గల్పిక డి. కథానిక
12. నిత్యం జరుగుతూ ఉన్న సంఘటనలపై పత్రికలలో సంపాదకులు, వ్యాసకర్తలు చేసే వాటిని ఈ క్రింది వానిలో ఏమని పిలుస్తారు?
   ఎ. సంపాదకీయం బి. విమర్శ వ్యాసం
   సి. ఇతిహాస కవిత డి. వార్తా వ్యాఖ్య
13. 1910లో "వ్యాస చంద్రిక" రాసిన రచయిత?
   ఎ. గిడుగు బి. గురజాడ
   సి. కందుకూరి డి. పానుగంటి
14. "కవి జీవితములు" అనే ప్రసిద్ధ స్వీయ చరిత్ర కర్త?
   ఎ. గురజాడ శ్రీ రాంమూర్తి
   బి. గురజాడ అప్పారావు
   సి. రాళ్ళపల్లి డి. కందుకూరి
15. "బతుకు పుస్తకం" అనే ప్రసిద్ధ స్వీయ చరిత్ర కర్త?




   ఎ. తిరుమల రామచంద్ర
   బి. రావి నారాయణ రెడ్డి సి. శ్రీపాద
   డి. ఉప్పల లక్ష్మణరావు
16. తెలుగులో తొలి నాటకము "మంజరీ మధు కరీయం" ను కోరాడ రామచంద్ర శాస్త్రి రచించిరి. ఈ నాటకం ఎన్ని అంకాల గల రూపకము?
   ఎ. నాలుగు బి. ఐదు
   సి. ఆరు డి. ఏడు
17. "కృష్ణశాస్త్రి కవులకే కవి" అన్న వారు?
   ఎ. విశ్వనాథ బి. జాషువా
   సి. శ్రీశ్రీ డి. రాయప్రోలు
18. "తెలుగుదేశపు సుబ్రమణ్య భారతి"గా పేరొందిన వారు?
   ఎ. వేమన బి. అడవి బాపిరాజు
   సి. మధునాపంతుల డి. గరిమెళ్ళ సత్యనారాయణ
19. దిగంబర కవులలో "నిఖిలేశ్వర్" నామకరణం కలిగిన కవి?
   ఎ. యాదవ రెడ్డి బి. హృషికేశరావు
   సి. బద్దంభాస్కర రెడ్డి డి. వీరరాఘవా చార్యులు
20. "మాకొద్దీ నల్ల దొరతనము" అనే గీతం రచించిన వారు?
   ఎ. గరిమెళ్ళ సత్యనారాయణ బి. కుసుమ ధర్మన్న
   సి. బసవరాజు అప్పారావు డి. జాషువా
21. 1955లో జరిగిన అభ్యుదయ రచయితల సభకు శ్రీశ్రీ అధ్యక్షుడిగా ఉన్నాడు. ఇది ఎన్నవ సభ?
   ఎ. మూడు బి. నాలుగు
   సి. ఐదు డి. ఆరు
22. నక్సలైట్ ఉద్యమాన్ని పశ్చిమ బెంగాల్‌లో "నక్సల్‌బరి" జిల్లాలో ఎవరు ఆరంభించారు?
   ఎ. మున్షీ ప్రేమ్ చంద్
   బి. చారుమజుందార్ సి. సుబ్బారావు ప్రాణిగ్రాహి
   డి. నగ్నముని
23. "జట్కా వాలా" రచయిత?
   ఎ. శ్రీ శ్రీ బి. వెంకటాపు సత్యం
   సి. పాణి గ్రాహి డి. ఆరుద్ర
24. "నరుడో భాస్కరుడో" అన్న ప్రసిద్ధ గేయరచయిత?
   ఎ. చెరబండరాజు బి. శివ సాగర్
   సి. కె.శివారెడ్డి డి. వరవరరావు
25. "ఎముకల కేకలు" రచయిత ఎవరు?
   ఎ. కె.శివారెడ్డి బి. భైరవయ్యా
   సి. నిఖిలేశ్వర్ డి. జ్వాలా ముఖి
26. తెలుగులో తొలి లక్షణ గ్రంథం?
   ఎ. అప్పకవీయం
   బి. ఆంధ్రశబ్ద చింతామణి
   సి. బాలవ్యాకరణం డి. కవిజనాశ్రయం
27. విభక్తులతో వ్రాయబడే కావ్యభేదం?
   ఎ. విభక్తి కావ్యం బి. ఉదాహరణ
   సి. ఔప విభక్తులు డి. ఆచ్ఛికం
28. సంస్కృత, ప్రాకృత సమాలకు సమానమైన భాషను ఏమంటారు?
   ఎ. తత్సవం బి. దేశ్యం
   సి. తద్భవం డి. అన్యదేశ్యం
29. "విద్యుత్‌లా ఊహించగల మనకు మద్యంలా పారే పాత ఛంధస్సు పనికిరాదు" అన్నది ఎవరు?
   ఎ. గురజాడ బి. ఆరుద్ర
   సి. దాశరథి డి. తిరుపతి వేంకట కవులు
30. "దేశము పట్టనంతటి మహాకవి" ఎవరు?
   ఎ. శ్రీ నాథుడు బి. నన్నయ
   సి. విశ్వనాథ డి. అల్లసాని పెద్దన
31. ఒక భాషావ్యవహర్త వస్తువు గాని, ఒక భావాన్ని గాని సూచించడానికి తగిన పదం ఆ భాషలో లేనప్పుడు, దానికి దగ్గర సన్నిహిత గల పదాన్ని తీసుకొనే పదాన్ని ఏమంటారు?
   ఎ. దేశ్యం బి. అన్యదేశ్యం
   సి. తద్భవం డి. తత్సవం
32. "నేనింకా నిషిద్ధ మానవుణ్ణే, నాది బహిష్కృత శ్వాస" అన్నది?
   ఎ. జాషువా బి. సతీష్ చందర్
   సి. కొలకనూరి ఇనాక్ డి. ఎండ్లూరి సుధాకర్
33. ఈ క్రింది వానిలో ఎవరు "అనుభూతి కవులు" కాని వారు?
   ఎ. ఇంద్రకంటి శ్రీకాంత శర్మ
   బి. ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి
   సి. ఇస్మాయిల్ డి. మో
34. "గొడ్డలి" అనే పదానికి ప్రకృతి పదము ఏది?
   ఎ. గొడ్డలి బి. కుళీరము
   సి. గొడుమ డి. కుఠారము
35. "ఇరులు" పదానికి పర్యాయ పదాలు?
   ఎ. కేసరములు, కురులు బి. చీకట్లు, ధ్వాంతములు
   సి. మరులు, హరులు డి. చీకటి, మరులు
36. "చరణం" పదానికి నానార్థాలు?
   ఎ. లయ, స్మృతి బి. పదం, వాక్యం
   సి. పద్యపాదం, పాదం డి. పల్లవి, అనుపల్లవి
37. 1 సూర్యగణం, 2 ఇంద్ర గణాలు, 2 సూర్య గణాలు గల పద్యమేది?
   ఎ. తేటగీతి బి. ఆటవెలది
   సి. కందము డి. మధ్యాక్షర
38. "పద్య కవిత్వ లక్షణాలు" తెలిపే శాస్త్రము ఏమంటారు?
   ఎ. అలంకార శాస్త్రము బి. ఛంద శాస్త్రము
   సి. పద్య శాస్త్రము డి. భాషా శాస్త్రము
39. "ఆయన ప్రొఫెసర్‌గారు" ఈ వ్యాక్యాన్నేమంటారు?
   ఎ. క్రియా సహిత బి. క్రియా రహిత
   సి. సామాన్య వాక్యం డి. సంశ్లిష్ట వాక్యం

### దేశ భక్తుడు గరిమెళ్ళ

"మాకొద్దీ తెల్ల దొరతనం" అంటూ సత్యాగ్రహుల్లో గొప్ప తెగువను, ఉత్తేజాన్ని కలిగించి... "దండాలు దండాలు భారత మాత" అంటూ ప్రజలను ఎంతగానో జాగృతం చేసిన కవి గరిమెళ్ళ సత్యనారాయణ. స్వాతంత్రోద్యమ కవుల్లో విశిష్టమైన స్థానం సంపాదించుకున్న ఈయన గేయాలన్నీ అప్పట్లో ప్రజలను ఉర్రూతలూగించి దేశశక్తిని రగిల్చాయి.

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా, గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14వ తేదీన గరిమెళ్ళ సత్యనారాయణ జన్మించారు. తల్లి సూరమ్మ, తండ్రి వేంకట నరసింహం. బీఏ పూర్తయ్యాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా, విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగానూ పనిచేశారు.

జాతీయోద్యమ స్ఫూర్తితో 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభలో సహాయ నిరాకరణ తీర్మానం అమోదించబడింది. ఆ వీరావేశంతో ఉద్యమంలోకి దూకిన గరిమెళ్ళ "మాకొద్దీ తెల్లదొరతనం" పాటను రాశారు. ఈ పాట ఆనాటి బ్రిటీషు కలెక్టరు బ్రేకన్ చెవినపడి ఆయన గరిమెళ్ళను పిలిపించి పాటను పూర్తిగా పాడమన్నారట. ఆ పాటను వ్రాసినందుకు గరిమెళ్ళకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారు. శిక్షపూర్తి చేసుకుని జైలు నుంచి విడుదలయ్యాక కూడా ఆయన మళ్ళీ ప్రజల మధ్య గొంతెత్తి పాడుతూ, ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకో సాగారు. ఈయనకు పెరుగుతున్న ప్రజాదరణను చూసిన బ్రిటీష్ ప్రభుత్వం, ఇతను బయట ఉండటంకంటే.. జైల్లో ఉండటమే మంచిదని భావించి అరెస్టు చేసి, కాకినాడ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. రెండు సంవత్సరాల జైలు శిక్షపడటంతో జైల్లో ఉండగా 1923లో ఆయన తండ్రి మరణించారు. అయితే గరిమెళ్ళ క్షమాపణ చెబితే, తండ్రిని చూసేందుకు వదిలిపెడతామని అన్నారట బ్రిటీష్ అధికారులు. అయితే దేశభక్తి జీర్ణించుకుపోయిన గరిమెళ్ళ క్షమాపణ చెప్పేది లేదని జైల్లోనే ఉండిపోయారు. జైలునుంచి విడుదలయ్యాక చాలాచోట్ల ప్రజల సన్మానాలందుకున్న గరిమెళ్ళ, వ్యక్తిగత జీవితంలో చాలా ఇబ్బందులనే ఎదుర్కొన్నారు. 1921లో గరిమెళ్ళ "స్వరాజ్య గీతములు" పుస్తకం వెలువడింది. 1923లో హరిజనుల పాటలు, 1926లో ఖండకావ్యములు, భక్తిగీతాలు, బాలగీతాలు మొదలైన రచనలు వెలువడ్డాయి. ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా జీవనం సాగించారు.

చివరిదశలో ఒకవైపు పేదరికం, మరోవైపు అనారోగ్యం ఆయనను బాగా దెబ్బతీశాయి. ఒక కన్ను పోగొట్టుకుని, పక్షపాతం బారిన పడ్డ ఆయన దిక్కుతోచని స్థితిలో కొంతకాలం యాచన మీద కూడా బ్రతికారు. దేశ భక్తుడు, స్వాతంత్ర్య పిపాసి గరిమెళ్ళ చరమ దశలో దుర్భరదారిద్ర్యాన్ని అనుభవిస్తూ 1952 డిసెంబర్ 18వ తేదీన పరమపదించారు. స్వాతంత్ర్యానంతరం మన పాలకులకు నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆయనను పట్టించుకోక పోవటం చాలా బాధాకరం.

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1.సి | 2.బి | 3.బి | 4.డి | 5.ఎ | 6.బి |
| 7.సి | 8.బి | 9.ఎ | 10.డి | 11.సి | 12.డి |
| 13.బి | 14.ఎ | 15.డి | 16.ఎ | 17.సి | 18.డి |
| 19.ఎ | 20.బి | 21.సి | 22.బి | 23.ఎ | 24.బి |
| 25.బి | 26.డి | 27.బి | 28.ఎ | 29.సి | 30.సి |
| 31.బి | 32.డి | 33.బి | 34.డి | 35.బి | 36.సి |
| 37.ఎ | 38.బి | 39.బి | | | |

APPSC Group -1 Prelims General Studies

# INDIAN ECONOMY

**ఇటీవల కాలంలో APPSC,TSPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్డ్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 17-3- 2024న జరిగిన Group-I ప్రశ్నాపత్రంలోని ఇండియన్ & ఆంధ్రప్రదేశ్ ఎకానమీ & ప్లానింగ్ ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం.**

(గత వారంతరువాయి...)

**ఇండియన్ & ఆంధ్రప్రదేశ్ ఎకానమీ & ప్లానింగ్**

**61. ఇటీవలి కాలంలో అనేక ప్రముఖ ఏజెన్సీలు భారత ఆర్థిక వ్యవస్థకు అధిక వృద్ధిని పునరుద్ఘాటించాయి. భారతదేశం అంచనా వేసిన అధిక వృద్ధికి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది ఉత్తమ కారణం /కారణాలు కావచ్చు?**

1. బలమైన ప్రయివేట్ తుది వినియోగ వ్యయం (పిఎఫ్‌సిఇ)
2. ప్రభుత్వము పెద్ద మూలధన వ్యయం నుండి ప్రయివేటు పెట్టుబడి వైపు దృష్టి సారించడం.
3. శీఘ్ర గమన వినియోగ వస్తువులు (ఎఫ్‌ఎమ్‌సిజి) పరిమాణంలో తగ్గింపుతో పాటు దేశీయ విమాన ప్రయాణికుల రద్దీ పెరుగుదల.
4. ఎల్ నినో డోలన క్షీణత మరియు మెరుగైన రబీ పంటపై ఆకాంక్ష

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4 2. 2 మరియు 3
3. 1,3 మరియు 4 4. 4 మాత్రమే

**62. భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల పురోగతికి సంబంధించి, క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. డిజిటల్ చెల్లింపుల ప్రచారం ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ నుండి ఆర్థిక సేవల విభాగానికి బదిలీ చేయబడింది.
2. ఇ-రూపీ అనేది వ్యక్తి మరియు ప్రయోజనం నిర్దిష్టంగా కాకుండా సంస్థ ఆధారిత రశీదు నిర్వహణ వ్యవస్థ.
3. హలో! యుపిఐ అనేది నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) చే గుర్తించబడిన ప్రయివేటు ప్రాయోజిత స్టార్టప్‌ల కన్సార్టియం ద్వారా రూపొందించబడిన ఏఐ (కృత్రిమ మేథస్సు) – వాయిస్ ఎనేబుల్డ్ పేమెంట్ ఫీచర్.
4. యుపిఐ లైట్ ఎక్స్ ఆఫ్‌లైన్ యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చెల్లింపులను ప్రారంభించడం ద్వారా మారుమూల ప్రాంతాల సవాళ్ళను పరిష్కరిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,3 మరియు 4 2. 3 మరియు 4
3. 3 మాత్రమే 4. 1 మరియు 4

**63. భారతదేశంలో పర్యాటక రంగం కీలకమైన సేవా ఉపరంగంగా మారింది. భారతదేశంలోని పర్యాటక రంగానికి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. నిధి అనేది ఆతిథ్యం మరియు పర్యాటక (యాత్ర) పరిశ్రమకు సేవలను అందించడానికి ఉద్దేశించిన సాంకేతిక ఆధారిత వ్యవస్థ.
2. 2047 నాటికి 100 మిలియన్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులతో భారతదేశాన్ని ఒక ట్రిలియన్ యుఎస్‌డి టూరిజం ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం సంకల్పించింది.
3. సగటు రోజువారీ రేటు మరియు అందుబాటులో ఉన్న గదికి వచ్చే ఆదాయంలో స్థిరమైన పెరుగుదలతో పాటు హెూటల్ ఆక్యుపెన్సీ రేటు వేగంగా పెరుగుతోంది.
4. భారత సేవల కొనుగోలు యజమానుల సూచిక (పిఎమ్‌ఐ) విస్తరిస్తున్న జోన్‌లో ఉంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. అన్ని 2. 1,2 మరియు 4
3. 2,3 మరియు 4 4. 1 మరియు 4

**64. మధ్యంతర కేంద్ర బడ్జెట్ (ఎఫ్‌వై25), భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్సహించడానికి కార్యక్రమాలను ప్రతిపాదించింది. క్రింది వాటిలో ఏ ప్రతిపాదనలు భారతదేశ గ్రీన్ ఎనర్జీ అనే థీమ్‌ను అభివృద్ధి చేయడంతో అనుసంధానించబడి ఉన్నాయి?**

1. సౌరశక్తి ప్రాజెక్టులను వినియోగించుకోవటానికి వయాబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్)
2. 2030 నాటికి 100ఎమ్‌టి బొగ్గ గ్యాసిఫికేషన్ మరియు ధృవీకరణ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడం
3. దేశీయ అవసరాలకై రవాణా మరియు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్‌జి) కోసం, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్‌జి) లో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సిబిజి)ని ఐచ్ఛికంగా కలపడం.
4. బయోమాస్ అగ్రిగేషన్ యంత్రాల సేకరణకు ఆర్థిక సహాయం అందించడం.
5. దేశంలో జీవ సంబంధ వస్తువుల తయారీ వ్యవస్థను విస్తరించడానికి చెల్లింపు భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడం.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,2,3 మరియు 5 2. 2 మరియు 4
3. 1,3 మరియు 5 4. 4 మరియు 5

**65. భారతదేశ విదేశీ వాణిజ్య రంగం పునరుద్ధరణకు దారితీసిన క్రింది ప్రకటనలో దేనిని ఉత్తమంగా వర్ణించవచ్చు?**

1. ఎఫ్‌వై 24లో భారతదేశ సరుకుల ఎగుమతి వృద్ధిలో నియంత్రణ, దానితో పాటు భారతదేశ సరుకుల దిగుమతుల వృద్ధి గణనీయంగా తగ్గింది.
2. పెరుగుతున్న ప్రపంచ గిరాకీతో వస్తువుల ధరలు పెరగడం
3. సరుకుల ఎగుమతులు మరియు దిగుమతుల పెరుగుదల తరువాత నికర సేవల రసీదులలో క్షీణత.
4. ప్రపంచ వాణిజ్య పరిమాణాన్ని అధిగమించి ప్రపంచ ఉత్పత్తిలో వృద్ధి.

**66. క్రింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్)లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి**

ధృవీకరణ (ఎ) – సరళమైన పన్ను వ్యవస్థకు ఉద్దేశించిన పన్నుల సంస్కరణలు సానుకూల ఉత్పాదకత లాభాలకు దారితీస్తాయి.

కారణం (ఆర్) – మోయలేని భారపు ఖర్చులను తొలగించడం మరియు వనరుల కేటాయింపులోని అసంగతులను తగ్గించడం ద్వారా అవి జిడిపి మరియు ఉపాధిల వృద్ధిని పెంచుతాయి. కోడ్ –

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్) (ఎ)ని వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజమే కాని (ఆర్) (ఎ)ని వివరించేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**67. జాతీయ మౌలిక సదుపాయాల పైప్‌లైన్ (నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ పైప్‌లైన్ (ఎన్ఐపి) కి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1.ఎన్ఐపిలో ఆర్థిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మాత్రమే ఉంటాయి కానీ సామాజిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు కాదు.
2. ఎన్ఐపి కేవలం కీలకమైన గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులు ఎన్ఐపి కవరేజ్ నుండి మినహాయించబడ్డాయి.
3.భారతదేశ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడి అవకాశాలను అందించడం, భారత దేశం లోకి పెట్టుబడులను ఆకర్షించడం ఎన్ఐపి లక్ష్యం.
4. ఇండియా ఇన్వెస్ట్‌మెంట్ గ్రిడ్ (ఐఐజి) వేదికగా ఎన్ఐపిని సులభతరం చేయడం ఆగిపోయింది మరియు దీనికి బదులుగా ఇన్వెస్ట్ ఇండియా ప్రస్తుతం ఎన్ఐపిని సులభతరం చేస్తోంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,2 మరియు 3 2. 3 మాత్రమే
3. 3 మరియు 4 4. 1, 2 మరియు 4

**68. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్) పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి**

ధృవీకరణ (ఎ) –
ఇ-నామ్‌లో నివేదించబడిన లావాదేవీలలో ఎక్కువభాగం, మండిల మధ్య మరియు రాష్ట్రాల మధ్య కంటే మండి లోపల జరుగుతాయి.

కారణం (ఆర్) –
వ్యవసాయ ఉత్పత్తులు మరియు పశుసంపద మార్కెటింగ్ (ఎపిఎల్ఎమ్) చట్టం, 2017 మండి లోపలి లావాదేవీలపై ఎక్కువ దృష్టిని కలిగి ఉండే ప్రగతిశీల వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలను అందిస్తుంది.

1. ఎ మరియు ఆర్ రెండూ నిజం మరియు ఆర్, ఏ ని వివరిస్తుంది.
2. ఎ మరియు ఆర్ రెండూ నిజమే, కాని ఆర్, ఏ ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**69. అసెట్ మానిటైజేషన్ ప్రోగ్రామ్ యొక్క వ్యూహాత్మక లక్ష్యాన్ని ఇలా వివరించవచ్చు –**

1. ప్రభుత్వ రంగ మూలధనాన్ని ఉపయోగించడం ద్వారా ప్రైవేటు రంగ ఆస్తులలో పెట్టుబడుల విలువను బయల్పరచడానికి ఒక చొరవ.
2. ఒక ప్రయివేటు రంగ సంస్థకు ప్రభుత్వం లేదా పబ్లిక్ అథారిటీ యాజమాన్యంలోని ఆస్తి యొక్క నిరవధిక వ్యవధి, లైసెన్సు/లీజును కలిగి ఉంటుంది.
3. ప్రయివేటు రంగ పెట్టుబడిదారుల నుండి మూలధనాన్ని ఉపయోగించడం ద్వారా ప్రభుత్వ ఆస్తుల యజమానులు కొత్త ఆర్థిక నిర్మాణాలను ఉపయోగించుకునే అవకాశాన్ని సులభతరం చేయడం.
4. పిపిపి మోడల్‌కు ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని అందించడం.

**70. సెక్యూరిటీస్ & ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. క్యాపిటల్ మార్కెట్ల ద్వారా మరింత సమర్థవంతమైన మౌలిక సదుపాయాల ఫైనాన్సింగ్‌ను సులభతరం చేయడానికి మౌలిక సదుపాయాల పెట్టుబడి ట్రస్ట్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్) మరియు మునిసిపల్ బాండ్‌ల కోసం సెబి నిబంధనలను మినహాయించింది.
2. సెబి ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెట్టింది. దీనిలో జాబితా చేయబడిన పెద్ద కార్పోరేట్‌లు ఋణ సెక్యూరిటీల జారీ ద్వారా వారి ఫైనాన్సింగ్ అవసరాలలో 25% తప్పనిసరిగా తీర్చాలి.
3. పెట్టుబడిదారుల బాధ్యతను ప్రోత్సహించడానికి కార్పోరేట్ బాండ్ పెట్టుబడి యొక్క కనీస టిక్కెట్ పరిమాణాన్ని సెబీ పెంచింది.
4. ఆర్‌బిఐతో పాటు సెబీ రిటైల్ డైరెక్ట్ స్కీమ్‌ను ప్రవేశపెట్టింది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 కేవలం 2. 2,3 మరియు 4
3. 3 మరియు 4 4. 3 కేవలం

**71. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం(ఆర్) పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి**

ధృవీకరణ (ఎ) –
ఇండియా స్టాక్ వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ సేవలకు ఆన్‌లైన్, పేపర్ రహిత మరియు నగదు రహిత డిజిటల్ యాక్సెస్‌ను ప్రారంభించింది. దీంతో ఈ-కేవైసీ నిర్వహణ ఖర్చు తగ్గింది.

కారణం (ఆర్) –
ఇండియా స్టాక్ రెండు ఇంటర్ కనెక్టెడ్ లేయర్‌లను కలిగి ఉంటుంది. మరియు వీటిలో చెల్లింపు లేయర్ ఇ-కెవైసి నిర్వహణ ఖర్చును తగ్గించింది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ)ని వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజమే కానీ, (ఆర్), (ఎ)ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**72. భారతదేశంలో ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణ ధోరణులకు (శాతాల్లో) సంబంధించి కింది శ్రేణులలో సరైన క్రమాన్ని ఎంచుకోండి –**

1. ఆహార ద్రవ్యోల్బణం>ప్రధాన ద్రవ్యోల్బణం>కేంద్ర ద్రవ్యోల్బణం
2. ప్రధాన ద్రవ్యోల్బణం>ఆహార ద్రవ్యోల్బణం>కేంద్ర ద్రవ్యోల్బణం
3.(ఆహారద్రవ్యోల్బణం=ప్రధాన ద్రవ్యోల్బణం)<కేంద్ర ద్రవ్యోల్బణం
4. కేంద్ర ద్రవ్యోల్బణం>ఆహార ద్రవ్యోల్బణం>ప్రధాన ద్రవ్యోల్బణం

**73. ద్రవ్యోల్బణానికి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. భారతదేశంలో పాలు యొక్క వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం (కాస్ట్ పుష్ ద్రవ్యోల్బణ) చక్రం మరింత ఎక్కువగా కనిపిస్తుంది.
2. భారతదేశంలో గోధుమ ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం యొక్క భారత్ అట్టా చొరవ గణనీయమైన పాత్రను పోషించింది.
3. పెరుగుతున్న వస్తువుల ధరల కారణంగా 2024 ప్రారంభంలో రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా పెరిగింది.
4. పెసర పప్పును చేర్చడానికి భారత్ దళ్ చొరవను కూడా విస్తరించారు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 4 2. 1 మరియు 3
3. 2,3 మరియు 4 4. 2 మాత్రమే

**74. ఎన్‌హాన్స్‌డ్ యాక్సెస్ మరియు సర్వీస్ ఎక్సలెన్స్ రిఫార్మ్స్ (ఇఎఎస్ఇ) కి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది /ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. ఇఎఎస్ఇ సంస్కరణలు భారతదేశంలోని ప్రధాన ఆర్థిక సంస్థల అధిపతులుగా ఉన్న డైరెక్టర్ల బోర్డుచే నిర్వహించబడతాయి.
2. ఇఎఎస్ఇ తదుపరి ప్రోగ్రామ్‌కు కేవలం ఒక (01) ప్రాధాన్యత ఉంది – కామన్ రిఫార్మ్స్ ఎజెండా.
3. డిజిటల్ ఎనేబుల్‌మెంట్‌తో కస్టమర్ సేవలో శ్రేష్టతను అందించడం అనేది ఇఎఎస్ఇ 6.0లో భాగంగా రూపొందించబడిన నాలుగు థీమ్‌లలో ఒకటి.
4. ఇఎఎస్ఇ సంస్కరణలు ప్రభుత్వ రంగ బ్యాంకులు (పిఎస్‌బిలు) అలాగే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి)లు రెండింటికీ ఉద్దేశించబడ్డాయి.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మాత్రమే 2. 1,2 మరియు 3
3. 2 మరియు 4 4. 1 మరియు 4

**75. స్టాండ్-అప్ ఇండియా పథకంకు సంబంధించి కింది ఫీచర్/ఫీచర్‌లలో ఏది/ఏవి సరైనవి?**

1. ఈ పథకం గ్రీన్‌ఫీల్డ్ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు బ్రౌన్‌ఫీల్డ్ ఎంటర్ ప్రైజ్‌లను కవర్ చేస్తుంది.
2. కొన్ని షరతులు పాటిస్తే వ్యక్తిగతేతర సంస్థలు కూడా ఈపథకం ప్రయోజనాన్ని పొందేందుకు అర్హులు.
3.10లక్షల వరకు వర్కింగ్ క్యాపిటల్ డ్రా చేయడానికి, నగదు క్రెడిట్ పరిమితి ద్వారా మంజూరు చేయవచ్చు.
4.ప్రాథమిక భద్రతతో పాటు, బ్యాంకులు నిర్ణయించినట్లుగా, స్టాండ్-అప్ ఇండియా లోన్‌ల కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ స్కీమ్ (సిజిఎఫ్ ఎస్ఐఎల్) యొక్క గ్యారెంటీ ద్వారా రుణాన్ని సురక్షితం చేయవచ్చు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 4 2. 1 మరియు 3
3. 1,2 మరియు 3 4. 4 మాత్రమే

76. ఆర్‌బిఐ-డిజిటల్ చెల్లింపుల సూచిక (ఆర్‌బిఐ-డిపిఐ)కి సంబంధించి క్రింది ప్రకటనలను పరిగణించండి.

1.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా చెల్లింపుల డిజిటలైజేషన్ పరిధిని సంగ్రహము చేయడానికి 2021ని బేస్ ఇయర్‌గా ఆర్‌బిఐ-డిపిఐ ని ప్రచురిస్తోంది.
2. ఆర్‌బిఐ-డిపిఐ 6 ఉప పరిమితులు ఉండే విస్తృత పారామితులను కలిగి ఉంటుంది.
3. ఆర్‌బిఐ-డిపిఐ ప్రారంభమైనప్పటి నుండి నిరంతరం పెరుగుతూనే ఉంది.
4.ఆర్‌బిఐ-డిపిఐలోని పారామితులలో వినియోగదారుడే కేంద్రబిందువు అనేది ఒకటి.

పై ప్రకటన /ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?

సూర్య



APPSC
Group -1 Prelims
General Studies

# INDIAN ECONOMY

**77. భారతదేశంలోని బ్యాంకింగ్ యంత్రాంగానికి సంబంధించి క్రింది ప్రకటన /ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్)ని పెంచడం వలన క్రెడిట్ సృష్టి పెరుగుతుంది.
2. నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్ఆర్) కొత్త డిపాజిట్ బేస్‌కు మాత్రమే వర్తిస్తుంది. అయితే పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తి (ఇంక్రిమెంటల్ క్యాష్ రిజర్వ్ రేషియో) (ఐసిఆర్ఆర్) ప్రత్యేకంగా కొత్త ఋణగ్రహీత ఋణ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది.
3. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎమ్‌సిఎల్ఆర్) గణనలో టేనార్ ప్రీమియం ఒక ముఖ్యమైన భాగం.
4. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎమ్ఎస్ఎఫ్) దీర్ఘ కాలిక పాలసీ రేటుగా ఉపయోగించబడుతుంది, సాధారణంగా బ్యాంక్ రేటు కంటే తక్కువగా ఉంటుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4    2. 3 మాత్రమే
3. 4 మాత్రమే    4. 1,3 మరియు 4

**78. పేదరికానికి వ్యతిరేకంగా భారతదేశం చేస్తున్న పోరాట సందర్భంలో ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. ప్రాపంచిక బహుమితీయ పేదరిక సూచీ (ఎమ్‌పిఐ) వలె కాకుండా, నీతి ఆయోగ్ అభివృద్ధి చేసిన జాతీయ బహుమితీయ పేదరిక సూచీ (ఎమ్‌పిఐ) అల్కైర్ ఫోస్టర్ (ఎఫ్) పద్ధతిని ఉపయోగించదు.
2. గ్రామీణ జనాభాతో పోలిస్తే పట్టణ జనాభాలో పేదరికం పెద్దగా క్షీణించింది.
3.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీలో (పిఎమ్‌జికెపి) ఆహార ధాన్యాల హక్కుల కవరేజ్ ఉంటుంది.
4. బహుమితీయ పేదరిక సూచి (ఎమ్‌పిఐ) ను బహిమితీయ పేదరికం మరియు పేదరికం యొక్క తీవ్రతను జోడించడం ద్వారా గణిస్తారు.

పై ప్రకటన /ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?

1. 1 మరియు 4    2. 3 మాత్రమే
3. 1 మరియు 3    4. ఏదీ చెల్లదు.

**79. పట్టణ అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి నిధికి (యుఐడిఎఫ్) సంబంధించి క్రింది ప్రకటన /ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. జి-సెక్ మార్కెట్ నుండి తీసుకోబడిన రిజర్వు బాండ్ల ద్వారా నిధి స్థాపించబడుతుంది.
2. టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో పట్టణ అవస్థాపన సౌకర్యాలను రూపొందించడానికి ఈ నిధి ప్రత్యేకంగా ప్రైవేటు ఏజెన్సీల ద్వారా పొందబడు తుంది.
3. యుఐడిఎఫ్ కోసం అర్హత కలిగిన కార్యకలాపాలు గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క మిషన్లు మరియు కార్యక్రమాలకు అనుసంధానించబడి ఉంటాయి.
4. ఈ నిధి సమిష్టిగా మున్సిపల్ కో ఆపరేటివ్ బ్యాంకుల క్లస్టర్ ద్వారా నిర్వహించబడుతుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మాత్రమే    2. 1,2 మరియు 4
3. 2,3 మరియు 4    4. 2 మరియు 3

**80. భారతదేశంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు సంబంధించి, క్రింది ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. స్టార్టప్ అగ్రి-బిజినెస్ ఇంక్యుబేషన్ ప్రోగ్రామ్ కింద స్వీకరించబడిన దరఖాస్తుల ఎంపిక ప్రక్రియకు మేనేజ్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్) కేంద్రం అధ్యక్షత వహించదు.
2. మార్గదర్శనం, సలహా, సహాయం, స్థితిస్థాపకత మరియు వృద్ధి (మార్గ్) అనేది ఎమర్జింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) (ఏఐ) సెక్టార్‌లో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడానికి ఒక ప్రత్యేకమైన వన్-స్టాప్ ప్లాట్ ఫారమ్.
3. స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ స్టార్టప్‌లకు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ ట్రయల్స్ నిర్వహించడానికి ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
4. స్టార్టప్‌ల కోసం ఫండ్ ఆఫ్ ఫండ్స్ స్కీమ్ (ఎఫ్ఎఫ్ఎస్) అనేది సెబీలో రిజిస్టర్ చేయబడిన వివిధ ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులకు (ఏఐఎఫ్‌లు) సహకారం అందించడానికి ఉద్దేశించబడింది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 2    2. 2,3 మరియు 4
3. 3 మరియు 4    4. 1 మాత్రమే

**81. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్) లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి**

ధృవీకరణ (ఎ) - జాతీయ ఉత్పత్తి అనేది ఆర్థిక కార్యకలాపాల వల్ల ఉత్పన్నమయ్యే అన్ని వస్తువులు సేవలను కొలుస్తుంది, అయితే జాతీయ ఆదాయం అనేది ఆర్థిక కార్యకలాపాల ఫలితంగా వచ్చే అన్ని ఆదాయాల మొత్తం. ఈ రెండూ పర్యాయపదాలు.

కారణం (ఆర్) -
వస్తువులు మరియు సేవల ఉత్పత్తి అనేది ముడిపదార్థాలతో పాటు మూలధనం మరియు శ్రమ వినియోగం ఫలితంగా ఏర్పడుతుంది మరియు ఇది స్వయంచాలకంగా ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్) (ఎ)ని వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజమే, కాని (ఆర్), (ఎ) ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**82. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)కు గల ప్రస్తుతం ఉన్న దృశ్యాలు మరియు సమస్యలకు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది /ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. బాలి ఒప్పందంలోని శాంతి నిబంధన, అభివృద్ధి చెందుతున్న దేశాలు పబ్లిక్ స్టాక్ హోల్డింగ్ పథకాల కార్యక్రమాల కోసం 10% సీలింగ్ పరిమితిని మించకూడదని పునరుద్ఘాటిస్తుంది.
2. గ్రీన్ బాక్స్ ఉత్పత్తి నిర్ణయాలతో సంబంధం లేని నిర్మాతలకు నేరుగా చెల్లింపులను ఉపయోగించడాన్ని నిషేధిస్తుంది.
3. తగ్గింపు కట్టుబాట్లు అనేది 'మద్దతు యొక్క మొత్తం కొలత పరంగా వ్యక్తీకరించబడింది. ఇందులో అన్ని ఉత్పత్తి-నిర్దిష్ట మద్దతు మరియు ఉత్పత్తియేతర నిర్దిష్ట మద్దతు ఒకే చిత్రంలో ఉంటుంది.
4. సాధారణంగా కాషాయం పెట్టె (అంబర్ బాక్స్)లో ఉంచే ఏదైనా మద్దతు బ్లూబాక్స్‌లో ఉంచబడదు, ఒకవేళ మద్దతు రైతులకు ఉత్పత్తిని పరిమితం చేయాలని ఆదేశించినప్పటికీ.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 3 మరియు 4    2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే    4. 1 మరియు 2

83. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్)లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి

ధృవీకరణ (ఎ) - బొగ్గును కడగడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది మరియు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. అయినప్పటికీ, భారతదేశంలో కడిగిన బొగ్గు వాడకం ఇప్పటికీ పరిమితం.

కారణం (ఆర్) - బొగ్గు వాషరీల పరిమిత స్థాపనకు విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని పెంచడం ద్వారా బొగ్గును కడగడం వల్ల మెరిట్ ఆర్డర్ షెడ్యూలింగ్ పరంగా ప్లాంట్‌లపై ప్రతికూల ప్రభావం పడుతుందనే భావన కారణంగా చెప్పవచ్చు.

1. (ఎ) ని మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ) ని వివరిస్తుంది.
2. (ఎ) ని మరియు (ఆర్) రెండూ నిజం మరియు (ఆర్), (ఎ) ని వివరించలేదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, అయితే (ఆర్) నిజం.

**84. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్‌డిజిలు) కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. 10వ లక్ష్యాన్ని సాధించడానికి యువకులకు సమాన వేతనం మరియు మంచి పనిని ప్రోత్సహించే ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం సంస్కరణ అవసరం.
2. భారతదేశంలో యస్‌డిజిల పర్యవేక్షణను సులభతరం చేయడానికి నీతి ఆయోగ్ నేషనల్ ఇండికేటర్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఎఫ్)ను అభివృద్ధి చేసింది.
3. మిషన్ లైఫ్ స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి రెండింటికీ మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ మరియు పారిశ్రామిక విధానాన్ని ప్రభావితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.
4. 4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యము యస్‌డిజి4)లో పొందుపరచిన గ్లోబల్ సిటిజన్‌షిప్ భావన అనేది మెరుగైన లేబర్ మార్కెట్‌లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో దేశాలలో అనువైన పౌరసత్వ హక్కులను సూచించే సూచన పదం.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. అన్నీ    2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే    4. 2 మరియు 4

**85. మానవ అభివృద్ధికి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. తలసరి స్థూల జాతీయ ఆదాయం (జిఎన్ఐ) ఒకే స్థాయిలో ఉన్న రెండు దేశాలు కానీ వివిధ మానవ అభివృద్ధి ఫలితాలతో ముగియడం అభివృద్ధి కంటే వృద్ధి యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది.
2. అసమానతపై దేశం యొక్క స్కోర్ సర్దుబాటు చేయబడిన మానవ అభివృద్ధి సూచిక (ఐహెచ్‌డిఐ) ప్రజలలో అసమానత లేనప్పటికీ దాని మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) వలె ఉండదు.
3. లింగ అభివృద్ధి సూచిక (జిడిఐ)లో, 1 కంటే తక్కువ విలువలు పురుషుల కంటే మహిళలకు అధిక అభివృద్ధిని సూచిస్తాయి.
4. ప్లానెటరీ ప్రెషర్స్ - అడ్జస్ట్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (పిహెచ్‌డిఐ) తరాల మధ్య అసమానత (ఇంటర్ జెనరేషన్ అసమానత) పై దృష్టి సారిస్తుంది, అదే విధంగా అసమానత - సర్దుబాటు చేసిన మానవ అభివృది సూచిక (ఐహెచ్‌డిఐ) తరంలోని వివిధ సమూహాల మధ్య అసమానత పై దృష్టి పెడుతుంది.
5. మానవ అభివృద్ధి నివేదిక 2021-22 ప్రకారం, ఒక కొత్త అనిశ్చిత సంక్లిష్టత ఏర్పడుతోంది, ఇందులో మూడు కొత్త ఆందోళనలు ఉన్నాయి. గ్రహాల మార్పులు, విస్తృతమైన సామాజిక పరివర్తనలు మరియు ధ్రువణ సమాజాలు.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 4 మరియు 5    2. 1,3 మరియు 5
3. 2 మరియు 3    4. 1,2 మరియు 4

**86. ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జోక్యాలకు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. డిస్ట్రిక్ట్ హబ్ ద్వారా స్పెషలిస్ట్ సేవలను పొందేందుకు అన్ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్నెస్ సెంటర్లలో టెలిమెడిసిన్ సౌకర్యం అందుబాటులో ఉంది.
2. కుటుంబ వైద్యుల పథకాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో (పిహెచ్‌సి) అనుసంధానించాల్సిన అవసరం లేకుండా ఒక స్టాండ్ ఎలోన్ ప్రాజెక్టుగా అమలు చేయడానికి ప్రణాళిక చేయబడింది.
3. కుటుంబానికి సంవత్సరానికి ఆదాయ పరిమితిని రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచడం ద్వారా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పునరుద్ధరించబడినది.
4. ఆరోగ్య ఆసరా పథకం కొన్ని అర్హత షరతులతో ఆపరేషన్ అనంతరం జీవనోపాధి భత్యాన్ని అందించడానికి ఉద్దేశించబడినది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1. మరియు 4    2. 2,3 మరియు 4
3. 3 మరియు 4    4. 1,3 మరియు 4

**87. ఆంధ్రప్రదేశ్‌లో రవాణా మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. కృష్ణానదిపై ముక్త్యాల మరియు మద్దిపాడు మధ్య ఆంధ్రప్రదేశ్‌లో మొదటి నదీ ప్రవాహ ప్రాజెక్టు ప్రతిపాదించబడినది.
2. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) నుండి సేకరించిన కార్పస్ ఫండ్‌తో భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభించబడినది.
3. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల పెట్టుబడులు ఓడరేవులు మరియు పారిశ్రామిక కారిడార్ల వంటి వ్యూహాత్మక పెట్టుబడులకు సంబంధించి మాత్రమే అమలు చేయబడతాయి, కానీ సమాజ ఆస్తులకు సంబంధించినది కాదు.
4. సేతు బంధన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో రైల్ ఓవర్ బ్రిడ్జిలు అభివృద్ధి చేయబడు తున్నాయి.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,2 మరియు 3    2. 4 మాత్రమే
3. 1 మరియు 4    4. 2 మాత్రమే

**88. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం 2023-27కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

1. రాష్ట్ర జిడిపిలో పరిశ్రమల ద్వారా కనీస సహకారం 25% సాధించడానికి
2. 2 వారాల్లో ఎండ్-టు-ఎండ్ ఫెసిలిటేషన్ అందించడానికి
3. సాధనకు సంబంధించిన పది ప్రాధాన్యతలను ఊహించడం
4. పెట్టుబడుల కోసం ప్లగ్ & ప్లే స్టేట్‌గా మారడం పై దృష్టి పెట్టడానికి
5. దరఖాస్తు అందిన తర్వాత 2 వారాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ లిమిటెడ్) (ఏపిఐఐసి) ద్వారా భూమి కేటాయింపును నిర్ధారించడం.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2,3 మరియు 5    2. 1, 2, 3 , 5
3. 5 మాత్రమే    4. 3 మరియు 4

**89. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా పాలసీ 2023 కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. రాబోయే ఐదేళ్లలో 1 ఎమ్‌పిటిఏ (సంవత్సరానికి మిలియన్ టన్నులు) సామర్థ్యం వరకు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లేదా 2.0 ఎమ్‌టిపిఏ సామర్థ్యం వరకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకోవడం లక్ష్యం.
2. న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్ఆర్ఇడిసిఏపి) (కొత్త మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, ఎ.పి. లిమిటెడ్) ఈ పాలసీ కింద నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.
3. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ద్రవ నత్రజని నిల్వ చేయడానికి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి గ్రీన్ హైడ్రోజన్ నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు.
4. థర్డ్-పార్టీ / పవర్ ఎక్స్ఛేంజ్ నుండి పునరుత్పాదక శక్తి మరియు/ లేదా బయోమాస్‌ని ఉపయోగించడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్ / గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని పాలసీ నిషేధిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 3    2. 1 మరియు 4
3. 1,2 మరియు 3    4. 3 మరియు 4

**90. ఆంధ్రప్రదేశ్ యొక్క సామాజిక - ఆర్థిక స్థితికి సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. ఎగుమతి ప్రోత్సాహకాల కోసం ఐకార్ - అరటి జాతీయ పరిశోధన కేంద్రం (ఎన్ఆర్‌సిబి), యొక్క ఉత్తమ రాష్ట్ర అవార్డును ఆంధ్రప్రదేశ్ గెలుచుకుంది.
2. సేవారంగం లోని కొన్ని ఉప రంగాల్లో పదే పదే తక్కువ రాబడుల కారణంగా ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి వృద్ధి రేటు ఇటీవలి కాలంలో క్షీణతను నమోదు చేస్తోంది.
3. 2023-24 ఫైనాన్షియల్ ఇయర్ కోసం ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి శాతం పరంగా రెవిన్యూ లోటు బడ్జెట్ ద్రవ్య లోటు కంటే ఎక్కువగా ఉంది.
4. భూకమతాలను రీసర్వే చేస్తున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపయోగించే సాంకేతికతను నిరంతరంగా పనిచేసే రిఫరెన్స్ స్టేషన్‌లు సాంకేతికతగా సూచిస్తారు.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1 మరియు 4    2. 2 మరియు 3
3. 2,3 మరియు 4    4. 2 మాత్రమే

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 61)1 | 62)4 | 63)2 | 64)2 | 65)1 | 66)1 |
| 67)2 | 68)3 | 69)3 | 70)1 | 71)3 | 72)1 |
| 73)1 | 74)1 | 75)1 | 76)3 | 77)2 | 78)2 |
| 79)1 | 80)3 | 81)1 | 82)3 | 83)1 | 84)3 |
| 85)1 | 86)4 | 87)3 | 88)2 | 89)1 | 90)1 |

# ECONOMICS FOR EVERY ONE

## Academic and Competitive Exams APSET, RCET, NET Exams Specical

(Continued from last Week..)

**Creative destruction**

- A concept, developed by Joseph Schumpeter, to explain economic innovation. Old inefficient companies must go out of business to release capital and workers so they can be used in new, more innovative ways.

**Credit**

- A catch-all term for the extension of loans to individuals, companies or organisations. The term is also used more generally to refer to the total amount of debt in an economy, as in credit crunch and credit expansion. More narrowly, a credit is a sum added to a bank account, as opposed to a debit.

**Credit crunch**

- A sudden reduction in the willingness of banks and others to lend money. This usually has adverse economic consequences.

**Credit default swap**

- A derivative contract between two parties in which one insures the other against the default of a bond or loan. One of the products at the heart of the 2007-09 financial crisis. See also swaps.

**Credit expansion**

- An increase in the willingness of banks and others to lend money. This normally happens in the course of an economic boom. If credit expands too fast, this can be a sign of excessive speculation, often in the property market.

**Creditor**

- A person or institution that is owed money.

**Crony capitalism**

- An economic system in which businesses thrive because of their connections with political leaders rather than prowess in a competitive market.

**Crowding out**

- The notion that actions by the state might restrict the options of the private sector. It usually applies to credit. If the government borrows a lot, and pushes up interest rates, then investors may not have enough capital to supply the investment needs of businesses.

**Cryptocurrency**

- Tokens created digitally and at the moment privately, although some central banks have created their own article. Enthusiasts see the currencies as a way of avoiding fiat currency and hence the oversight of governments and banks; ownership and transfer are recorded in a distributed ledger, called the block chain. The value of cryptocurrencies has been highly volatile, making it difficult for them to be either a store of value or medium of exchange, two essential functions of a conventional currency.

**Currency**

- The monetary unit of a nation state, or group of states. Examples are the American dollar, the euro and the Japanese yen. In the modern era, most currencies are allowed to rise and fall in value against each other and are traded in the foreign exchange market.

**Currency peg**

- A system in which a national currency is fixed in relation to another currency (usually the US dollar). In the modern era, this tends to be done by a developing country with a history of inflation and currency depreciation; the peg is supposedly a way of imposing some discipline. Often, however, maintaining the peg leads to pain in the form of high interest rates and recession, so the link is abandoned.




**Current account**

- This measures all the non-financial transactions between a country and the rest of the world-chiefly its imports and exports of goods and services-and transfers such as remittances and financial aid. Since the balance of payments must balance, a current account deficit necessitates a capital account surplus (an inflow of money) to balance it.

**Debt**

- Money borrowed from someone else, whether a bank, a company or a person.

**Default**

- When a borrower fails to repay a debt. Widespread defaults are problematic since they can lead to a collapse in the banking system.

**Deflation**

- Falling prices across an entire economy. Deflationary years were quite common under the gold standard when prices were stable over the long run, with some up and some down years. But deflation tends to be a problem in the modern era since it tends to be associated with falling nominal incomes. Since debt repayments are fixed in nominal terms, deflation often leads to a crisis as debtors struggle to repay their loans. Not to be confused with disinflation. For more, see this Explainer.

**Demographics**

- Characteristics of a population, such as size or composition by age. Demographics and demographic change can have an effect on economic growth; if there are more people of working age, growth is likely to be stronger.

**Dependency ratio**

- The proportion of the population that is not of working age, compared with that which could work, if it chose to. Conventionally, dependants are defined as those aged up to 14 or over 65. Sometimes the figures are separated into youth dependency and old-age dependency. The higher the ratio, the greater the tax burden that is likely to fall on the working population; this is a problem for many developed economies, given the numbers now surviving into old age. See also economically inactive.

**Deposit insurance**

- A scheme whereby a government agrees to compensate depositors if a bank goes bust. This can help prevent bank runs, when depositors panic.

**Depreciation**

- In the foreign exchange markets, this means a decline in the value of a currency; eg, "the pound depreciated by 10% against the dollar". (See also devaluation.) In accounting, this relates to the gradual decline in the value of an asset, due to wear and tear. Companies depreciate their assets over their lifetime; this will show up as a deduction on the income account and a reduction in the value of assets on the balance-sheet.

**Depression**

- A prolonged and sharp fall in economic output, associated with a high level of unemployment. The Great Depression of the 1930s is the most notable example.

**Deregulation**

- It is a staple of conservative thought that there are too many regulations which hold back economic growth. So every few years, governments announce a policy of deregulation to cut back the red tape. It turns out, however, that public opinion often demands that governments act to ban things that are bad, or that are disliked. And so more regulations are introduced.

**Derivatives**

- Financial assets whose value "derives" from something else, such as a stock market index or a commodity price. Examples include futures, options and swaps. Derivatives are often used to insure against a sudden change in the value of a key variable, such as a sharp rise in the oil price. But they can also be used to speculate on price movements which is why Warren Buffett, a veteran investor, described them as "financial weapons of mass destruction".

**Devaluation**

- A formal reduction in the value of a currency. This occurs when a country has a fixed exchange rate and decides to alter the rate; for example, sterling was devalued in 1949 and 1967. Depreciation, in contrast, is a day-to-day currency decline.

**Developed countries**


- A term used for nations where incomes per person are high, relative to the global average. These countries tended to industrialize early and are mainly based in Europe, and in former European settler colonies in North America and Australasia. Many Asian nations such as Japan and South Korea are also classified as developed. For more, see this article.

**Developing countries**

- A term used to describe countries where income per person is lower than in "developed nations". These countries will usually have industrialised later than those in Europe or America. There is no official designation of developing countries and the World Bank uses the terms "lower-middle" and "low-income".

**Diminishing returns**

- Production involves certain inputs; labour, machinery, raw materials. At first, adding more inputs will improve productivity substantially; using fertilisers on crops for example or adding waiters in a restaurant to serve more diners. But eventually the marginal gains from adding more inputs will reduce; the waiters will have fewer people to serve. This is the law of diminishing returns



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

సూర్య


# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణ జాగ్రఫీ

- తెలంగాణ రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2014-15 ప్రకారం రాష్ట్రంలో 26,969 చ.కి.మీ. విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్నాయి
- ఇది రాష్ట్ర భూ భాగంలో 24.07%.
- దేశ అటవీ విస్తీర్ణంలో రాష్ట్ర అటవీ విస్తీర్ణం 4.22%.
- అడవి విస్తీర్ణం పరంగా రాష్ట్రం 13వ స్థానంలో ఉంది.
- తెలంగాణలో ప్రధానంగా మూడు రకాల అడవులు విస్తరించి ఉన్నాయి.

**1. ఆర్ధ్ర ఆకురాల్చే అడవులు :**

- 100 సెం.మీ. నుండి 200 సెం.మీ. వర్షపాతం గల ప్రాంతాలు
- రకాలు : వేగి, మద్ది, జిట్రేగి
- ప్రాంతాలు : ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్

**2) శుష్క ఆకురాల్చే అడవులు :**

- 70 సెం.మీ. నుండి 100 సెం.మీ. మధ్య వర్షపాతం ఉండే ప్రాంతాలు.
- రకాలు : వెలగ, ఏగిస, వేప, టేకు, దిరిసెన, బూరుగ, వెదురు.
- ప్రాంతాలు : వరంగల్, మెదక్, కరీంనగర్, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి.

**3) ముళ్ళతో కూడిన పొదలు లేదా చిట్టడవులు :**

- 70 సెం.మీ. కంటే తక్కువగా వర్షపాతం ఉండే ప్రాంతాలు.
- రకాలు : తుమ్మ, రేగి, మొగిలి, తంగేడు
- ప్రాంతాలు : నల్గొండ, రంగారెడ్డి, వికారాబాద్
- నిజామాబాద్ జిల్లా అడవుల్లో రూసాగడ్డి లభిస్తుంది. దీనిని సుగంధ పరిమళ తయారీలో ఉపయోగిస్తారు.
- శ్రీగంధం చెట్లు మెదక్ జిల్లాలో పెరుగుతున్నాయి. దీని తైలాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. మన దేశంలో పరిమళ ద్రవ్యాల తయారీకి దీన్ని ఉపయోగిస్తున్నారు.
- ఇప్పపువ్వు, తునికాకు-ఆదిలాబాద్, కరీంనగర్.
- తెల్లపోనికి చెట్టు కలప - ఆదిలాబాద్ (నిర్మల్ కొయ్యబొమ్మలు తయారీలో వాడుతారు)
- తెలంగాణలో అధికంగా ఆకురాల్చు అడవులు ఉన్నాయి.
- తెలంగాణ అటవీ పరిశోధన కళాశాల - ములుగు (సిద్దిపేట)
- తెలంగాణ అటవీ క్షేత్ర పరిశోధన కేంద్రం - దూళపల్లి (మేడ్చల్)
- తెలంగాణ ఫారెస్టు అకాడమీ - దూళపల్లి (మేడ్చల్) వీరి మాసపత్రిక వన సంరక్షిణి త్రైమాసిక పత్రిక - వనజ్యోతిక

**తెలంగాణలో అడవులు ఎక్కువ విస్తీర్ణం గల జిల్లాలు :**

1. భద్రాద్రి కొత్తగూడెం 2. ములుగు 3. నాగర్ కర్నూల్ 4. ఆసిఫాబాద్ 5. మంచిర్యాల

**తెలంగాణలో అడవులు తక్కువ విస్తీర్ణం గల జిల్లాలు :**

1. హైదరాబాద్ (2) కరీంనగర్ (3) గద్వాల్ (4) హన్మకొండ

**తెలంగాణలో అడవులు శాతం ఎక్కువ గల జిల్లాలు :**

1. ములుగు 71.8%
2. భద్రాద్రి కొత్తగూడెం (60.9%)
3. కొమురంభీం ఆసిఫాబాద్ (54.4%)
4. ప్రొ. జయశంకర్ భూపాలపల్లి (51.6%)
5. మంచిర్యాల (45.2%)

**తెలంగాణలో అడవులు తక్కువ శాతం గల జిల్లాలు :**

1. కరీంనగర్ (0.1%)
2. జోగులాంబ గద్వాల్ (0.3%)
3. హైదరాబాద్ (0.8%) 4. జనగాం (1%)

**1. క్రింది వానిలో రాష్ట్రంలో అత్యధిక అటవీ విస్తీర్ణం గల జిల్లాలు అవరోహణ క్రమంలో గుర్తించండి?**

1. భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, కోమురంభీం ఆసిఫాబాద్
2. కోమురంభీం ఆసిఫాబాద్, నాగర్ కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం
3. నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, కోమురం భీం ఆసిఫాబాద్
4. భద్రాద్రి కొత్తగూడెం, కోమురం భీం ఆసిఫాబాద్, నాగర్ కర్నూల్.

**2. క్రింది వాటిని జతపరచండి**

| అటవి ఉత్పత్తి | ఉపయోగాలు |
|---|---|
| 1. పునికి | ఎ. తోళ్ళ భద్రత |
| 2. రూసాగడ్డి | బి. సారాయి తయారీ |
| 3. ఇప్పపువ్వు | సి. సుగంధ పరిమళ తయారీ |
| 4. తంగేడు | డి. కొయ్యబొమ్మల తయారీ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**3. క్రిందివానిలో సరైన అంశాలను పరిశీలింపుము.**

ఎ. టేకు అత్యధికంగా నిర్మల్, మంచిర్యాల జిల్లాలో లభ్యమవుతుంది.
బి. టేకుని కలపలలో రారాజు అని పిలుస్తారు.
సి. నీలాంబరి టేకుని యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చారు.
డి. టేకు వృక్షం చిట్టడవులు క్రిందకి వస్తాయి.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**4. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) - రిజర్వుడు అడవులలోకి ప్రజలు ప్రవేశించడం, కలప కోసం చెట్లను నరకడం, పశువులను మేపడం నిషేధం
కారణం (ఆర్) - రిజర్వుడు అడవులు ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి.

1. (ఎ) నిజమైనది మరియు (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరియైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
4. (ఎ) మరియు (ఆర్) రెండూ సరియైనవే మరియు (ఎ) కి (ఆర్) సరైన వివరణ

**5. క్రింది వాటిని జతపరుచుము.**

| జిల్లాలు | అటవీశాతం |
|---|---|
| 1. కరీంనగర్ | ఎ. 0.1% |
| 2. గద్వాల్ | బి. 0.3% |
| 3. హైదరాబాద్ | సి. 0.8 % |
| 4. జనగాం | డి. 1% |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**6. గ్రామీణ ప్రాంత ప్రజల పశుగ్రాసం మరియు వంట చెఱుకు అవసరాలను తీర్చడంలో కీలకపాత్ర వహిస్తున్న అడవులు ఏవి?**

1. ఆర్ద్ర ఆకురాల్చే అడవులు
2. ముళ్లతో కూడిన పొద అడవులు లేదా చిట్టడవులు
3. అనార్ద్ర వెదురు జాతి వృక్షాలతో కూడిన అడవులు
4. ఆర్ద్ర టేకు జాతి వృక్షాలతో కూడిన అడవులు

**7. క్రింది వానిలో అత్యల్ప అటవీ విస్తీర్ణం గల జిల్లాలు ఆరోహణ క్రమంలో గుర్తించండి**

1. గద్వాల్, హన్మకొండ, హైదరాబాద్, కరీంనగర్
2. కరీంనగర్, గద్వాల్, హైదరాబాద్, జనగాం
3. హైదరాబాద్, కరీంనగర్, గద్వాల్, హన్మకొండ
4. హన్మకొండ, గద్వాల్, కరీంనగర్, హైదరాబాద్

**8. తెలంగాణ రాష్ట్రంలో ఏ రకానికి చెందిన అడవులు అత్యధికంగా ఉన్నాయి?**

1. సతత హరిత అరణ్యాలు 2. పర్వతీయ అరణ్యాలు
3. ముళ్ళతో కూడిన పొదలు లేదా చిట్టడవులు
4. ఆర్ద్ర మరియు శుష్క ఆకురాల్చే అడవులు

**9. తెలంగాణ అటవీ పరిశోధన కేంద్రం ఎక్కడ ఉన్నది?**

1. ములుగు 2. దూళపల్లి
3. గచ్చిబౌలి 4. రాజేంద్రనగర్

**10.క్రింది వాటిని జతపరుచుము**

| అటవీ ఉత్పత్తులు | ఉపయోగాలు |
|---|---|
| 1. కుష్‌కుష్ గడ్డి | ఎ.కూలర్లను చల్లబరిచే సాధనం |
| 2. తునికాకు | బి. బీడీల తయారీ |
| 3. సబాయి గడ్డి | సి. పేపరు తయారీ |
| 4. రోజ్ ఉడ్ | డి. రైల్వే స్లీపర్స్ తయారీ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**11.క్రింది వాటిని పరిశీలింపుము**


ప్రతిపాదన (ఎ) - బ్రహ్మజెముడు, నాగజెముడు, తుమ్మ చిట్టడవులకి చెందినవి
కారణం (ఆర్) - ఈ అడవులు తక్కువ వర్షపాతంతో కూడిన జెరోఫైటిక్ కుటుంబానికి చెందినవి.

1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

**12.క్రింది వాటిలో సరైన అంశాలను పరిశీలింపుము**

ఎ. వెదురుని పచ్చ బంగారం అని పిలుస్తారు.
బి.వెదురుని పేదవాడి కలప అంటారు.
సి.వెదురు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ ఆసిఫాబాద్ జిల్లాల్లో లభ్యమవుతుంది.
డి.మగవెదురుతో పోలీసుల లాఠీలు తయారుచేస్తారు.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి



## తెలంగాణ అడవులు

**13.క్రింది వానిలో సరికాని జత ఏది?**

1. టేకు - గోదావరి నది పరివాహక ప్రాంతం
2. కలప గుజ్జు - సుగంధ పరిమళాలకు
3. వెదురు - కోయ జాతుల నివాసాలు
4. సీతాఫలాలు - మహబూబ్ నగర్

**14.తెలంగాణ అటవీ పరిశోధన కళాశాల ఎక్కడ ఉన్నది?**

1. ములుగు 2. ధూళపల్లి 3. ఆదిలాబాద్ 4. ఖమ్మం

**15.క్రింది వానిలో సరైన అంశాలను పరిశీలింపుము.**

ఎ. తెలంగాణ రాష్ట్రం అడవుల పరంగా దేశంలో 13వ స్థానంలో ఉన్నది.
బి. ఇది రాష్ట్ర అటవీ విస్తీర్ణం 24.07%
సి. దేశ అటవీ విస్తీర్ణంలో రాష్ట్ర అటవీ విస్తీర్ణం 4.2%గా ఉన్నది.
డి. అటవీ విస్తీర్ణత పెరుగుదల రేటులో దేశంలో తెలంగాణ రాష్ట్రం 2వ స్థానంలో ఉన్నది.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

16. క్రింది వాటిని జతపరుచుము.

| అటవీ ఉత్పత్తి | జిల్లా |
|---|---|
| 1. రూసా గడ్డి | ఎ. మెదక్ |
| 2. కాగితం - రేయాన్ | బి. నల్గొండ |
| 3. తాటిచెట్టు | సి. ఆదిలాబాద్ |
| 4. గంధపు చెట్టు | డి. నిజామాబాద్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

**17.పొనికి కర్రతో కొయ్యబొమ్మలను తయారు చేయటాన్ని ఏమని పిలుస్తారు?**

1. పార్బిన్ 2. నక్కాష్ 3. ఇద్రిస్ 4. వెర్నియస్

**18.క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) - ఆకురాల్చే అడవులను ఋతుపవన ప్రాంతపు అరణ్యాలు అని పిలుస్తారు.
కారణం (ఆర్) - వేసవి కాల ఆరంభంలో భాష్పోత్సేక ప్రక్రియను నియంత్రించడానికి ఈ అడవుల వృక్షాలు తాత్కాలికంగా ఆకులను రాలుస్తాయి.

1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాదు (ఆర్) నిజమైనది.
4. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.

**19.దేవాలయాలు, దర్గాలు, చర్చిల దగ్గర స్థానిక ప్రజల చేత సంరక్షించబడే చిన్న అటవీ ప్రదేశాలు ఏవి?**

1. హరిత పాఠశాల 2. హరిత తెలంగాణ
3. సామాజిక అడవుల పెంపక కార్యక్రమం
4. పవిత్ర అటవీ ప్రదేశాలు.

**20.క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. పసుపు తయారీ కేంద్రం | ఎ. ఏటూరి నాగారం |
| 2. సబ్బుల తయారీ కేంద్రం | బి. నిర్మల్ |
| 3. తేనె శుద్ధి కేంద్రం | సి. కామారెడ్డి |
| 4. జిగురు శుద్ధి కేంద్రం | డి. ములుగు |

1. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
2. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**21.కోతులు వాపసు పోవాలె వానలు వాపసు రావాలె అనే నినాదం దేని ద్వారా వచ్చింది?**

1. హరితహారం 2. హరిత పాఠశాల
3. హరిత తెలంగాణ
4. సామాజిక అడవుల పెంపక కార్యక్రమం

**22. గ్రీన్ డే గా ఎప్పుడు పాటించాలని నిర్ణయించారు?**

1. 2017 జూన్ 05 2. 2017 జులై 15
3. 2017 మార్చి 21 4. 2017 జూన్ 21

**23.క్రింది వానిలో సరియైన అంశాలను పరిశీలింపుము**

ఎ. హరితహారం పథకం 6వ విడత కార్యక్రమం 2020 జూన్ 25వ తేదీన ప్రారంభించారు.
బి. ఈ కార్యక్రమం మెదక్ జిల్లా నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ప్రారంభించారు.
సి. ఈ కార్యక్రమ నినాదం జంగిల్ బచావో-జంగిల్ బడావో
డి. ఈ కార్యక్రమ నినాదం అడవిని కాపాడుదాం - అడవిని విస్తరిద్దాం.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**24.క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. సోయా ప్రాసెసింగ్ యూనిట్ | ఎ. ఉట్నూర్ |
| 2. చింతపండు ప్రాసెసింగ్ | బి. కొండనాగుల |
| 3. షాంపూ తయారీ కేంద్రం | సి. నాగర్ కర్నూల్ |
| 4. సుగంధ నూనె తయారీ | డి. నిజామాబాద్ |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**25. క్రింది వానిలో సరికానిది ఏది?**

1. రిజర్వ్ & అన్‌రిజర్వ్ ఫారెస్ట్ - అటవీ అధికారుల ఆధీనంలో
2. రిజర్వ్ ఫారెస్ట్ - ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది.
3. రక్షిత ఫారెస్ట్ - ప్రభుత్వ పరిరక్షణలో ఉంటుంది.
4. వర్గీకరించబడని ఫారెస్ట్ - ఈ అడవులలో చెట్లు నరకడానికి ఏ మాత్రం ఆటంకం లేదు.

జవాబులు : 1)1, 2)2, 3)3, 4)4, 5)1, 6)2, 7)3, 8)4, 9)2, 10)1, 11)3, 12)4, 13)2, 14)1, 15)4, 16)3, 17)2, 18)1, 19)4, 20)3, 21)1, 22)2, 23)4, 24)3, 25)1

పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.



# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారంతరువాయి...)

**మహారత్న కంపెనీలు - అర్హత :**

భారతప్రభుత్వం 2010లో ఉన్నత మహారత్న వర్గాన్ని ఏర్పాటు చేసినది.

అర్హతలు :

1. నవరత్న హోదా ఉండాలి.
2. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఇండియన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితాలో నమోదు కావాలి.
3. పన్ను తర్వాత సగటు వార్షిక నికరలాభం గత మూడేళ్ళలో 5,000 కోట్లు దాటాలి.
4. సగటు వార్షిక టర్నోవర్ మూడు సంవత్సరాలకు 25,000 కోట్లు ఉండాలి.
5. సగటు వార్షిక నికర విలువ మూడు సంవత్సరాలకు 15,000 కోట్లు ఉండడం మొదలైనవి మహారత్న కంపెనీ కావడానికి అర్హతలు. అదేవిధంగా మహారత్న హోదా గల కంపెనీలు 5,000 కోట్ల విలువ వరకు పెట్టుబడి పెట్టే స్వేచ్ఛను కలిగి ఉండాలి.

**8. భారతదేశంలో 2024 నాటికి ఎన్ని నవరత్న కంపెనీలు ఉన్నాయి?**

ఎ. 13 బి. 14 సి. 15 డి. 16

జవాబు : డి

వివరణ : నవరత్న హోదాను 1997లో 9 కంపెనీలకు కల్పించారు. నవరత్న కంపెనీలు కేంద్రప్రభుత్వం నుండి ఎటువంటి ఆమోదం లేకుండా రూ.1000 కోట్లవరకు పెట్టుబడి పెట్టవచ్చు. 2024 జనవరి నాటికి 16 పరిశ్రమలకు నవరత్న హోదా కలదు. వీటి జాబితా క్రింది విధంగా ఉంది.

| వ.సంఖ్య | కంపెనీపేరు | స్థాపించిన సంవత్సరం |
|---|---|---|
| 1. | భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ | 1954 |
| 2. | హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ | 1940 |
| 3. | మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ | 1986 |
| 4. | ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ | 1965 |
| 5. | కంటైనర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | 1988 |
| 6. | నేషనల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1960 |
| 7. | నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ | 1981 |
| 8. | నైవేలి లిగ్నైట్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1956 |
| 9. | ఓఎన్‌జిసి విదేశీ లిమిటెడ్ | 1965 |
| 10. | నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ | 1958 |
| 11. | రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ | 1971 |
| 12. | షిప్పింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ | 1961 |
| 13. | రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ | 2003 |
| 14. | రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ | 1978 |
| 15. | ఐఆర్‌సిఓఎన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ | 1976 |
| 16. | ఆర్‌ఐటిఇఎస్ లిమిటెడ్ | 1974 |

**మినీరత్న :**

2023 నాటికి 74 మినీరత్న కంపెనీలు ఉన్నాయి. వీటిని 62 మినీరత్న కేటగిరీ-1 మరియు 12 మినీరత్న కేటగిరీ-2 కంపెనీలుగా విభజించారు. వరుసగా మూడు సంవత్సరాల పాటు నిరంతర లాభాలు పొందుతూ సగటున సంవత్సరానికి ఆర్జించిన లాభం తప్పనిసరిగా 30 కోట్ల రూపాయలు ఉండే సంస్థలకు మినీరత్న-1 హోదా ఇస్తారు.

ఆర్థిక స్వయంప్రతిపత్తి పరంగా మినీరత్న-1 ఎంటర్‌ప్రైజెస్ కొన్ని షరతులకు లోబడి ప్రభుత్వ అనుమతి పొందకుండానే ఒక ప్రాజెక్టులో రూ. 100 కోట్ల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మినీరత్న-2 ఎంటర్‌ప్రైజెస్ గరిష్ట పరిమితి రూ.50కోట్లు. ఈ పరిమితులను వరుసగా రూ.500 కోట్లు మరియు రూ. 250 కోట్లకు పెంచారు.

**9. క్రింది జతలలో ఏది తప్పుగా జతచేయబడింది?**

ఎ. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ - మినీరత్న

బి. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా - నవరత్న

సి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ - నవరత్న

డి. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ - మహారత్న

జవాబు : బి

వివరణ : భారత ప్రభుత్వం ఫిబ్రవరి 2009లో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) కంపెనీకి మినీరత్న కేటగిరి -1 హోదాను ఇచ్చినది.

## పారిశ్రామిక రంగం

**భారతదేశంలో ఖాయిలా పడ్డ పరిశ్రమలు - నివారణా చర్యలు :**

సిక్ ఇండస్ట్రీస్ కంపెనీ చట్టం -1985 ప్రకారం, ఒక కంపెనీ యొక్క నష్టాలు మరియు అప్పుల మొత్తం దాని ఆస్తుల కంటే ఎక్కువగా ఉంటే దానిని ఖాయిలా పడ్డ పరిశ్రమ అంటారు. సిక్ యూనిట్లు, బ్రేక్-ఈవెన్ పాయింట్ (మొత్తం రాబడి = మొత్తం ఖర్చు) కంటే తక్కువగా పనిచేస్తాయి. వాటి దీర్ఘకాలిక మనుగడ కోసం, నిధుల కోసం బాహ్య వనరులపై ఆధారపడవలసి ఉంటుంది.

నేషనల్ టెక్స్‌టైల్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఎన్‌టిసి) ఏప్రిల్ 1968లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ప్రైవేటురంగంలో అనారోగ్య వస్త్ర పరిశ్రమల వ్యవహారాల నిర్వహణ కోసం స్థాపించబడినది.

కంపెనీచట్టం - 1956 ప్రకారం 31 జులై 1970లో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సిసిఐ) ను స్థాపించారు. రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసి వివిధ నూలు మిల్లులకు సప్లయి చేస్తోంది.

ది ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐఆర్‌సిఐ), అనారోగ్యంతో ఉన్న పారిశ్రామిక సంస్థల పునరావాసం కోసం 1971లో స్థాపించబడినది. ఖాయిలా పడిన పరిశ్రమలకు విత్త సహాయాన్ని అందించడం దీని ముఖ్య విధి. 1985లో ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఆర్‌బిఐ) గా పునర్నిర్మించబడింది.

ఎన్.డి. తివారి కమిటీ సూచనల మేరకు 1985లో సిక్ ఇండస్ట్రీస్ కంపెనీ చట్టాన్ని ఏర్పాటు చేసారు. ఖాయిలా పడ్డ పరిశ్రమల నష్ట నివారణ చర్యలు, మరియు నియమ నిబంధనలను ఈ చట్టంలో రూపొందించారు.

సిక్ ఇండస్ట్రియల్ కంపెనీల చట్టం 1985 ప్రకారం ఏప్రిల్ 1987లో బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ & ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ సంస్థను ఏర్పాటు చేసారు. జబ్బుపడిన పారిశ్రామిక సంస్థల ఆర్థిక మరియు కార్యాచరణ పునర్నిర్మాణాన్ని అందించడం మరియు వాటిని పునరుద్ధరించడం మరియు పునరావాసం కల్పించడం దీని ప్రధాన విధి. ఖాయిలా పడ్డ సంస్థ మూసివేత, విలీనం మరియు కొనసాగింపు నిర్ణయాలను ఈ బోర్డ్ తీసుకుంటుంది.

ఖాయిలా పడ్డ సంస్థకు, భారమైన ఉద్యోగులను తగ్గించడం, ఖర్చులను ఆదా చేయడం మరియు ఉత్పాదకతను మెరుగుపరచడం కోసం స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్) 1998లో ప్రవేశపెట్టారు.

ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి వీలుకాని పరిస్థితుల్లో 1999లో ఎగ్జిట్ పాలసీని ఏర్పాటు చేసారు.

జాతీయ పునరుద్ధరణ నిధిని (నేషనల్ రెన్యువల్ ఫండ్ - ఎన్ఆర్ఎఫ్) ఫిబ్రవరి 1992లో 20 కోట్లతో ఏర్పాటు చేసారు. ఖాయిలా పడిన పరిశ్రమలను ఆదుకోవడానికి ఈ నిధిని ఏర్పరిచారు. ఫిబ్రవరి 2000లో ఎన్ఆర్ఎఫ్ రద్దు చేయబడినది.

భారతదేశంలో అనారోగ్యంతో ఉన్న పారిశ్రామిక సంస్థలకు పునరావాసం కల్పించడానికి ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐఐబిఐ) ను 1997లో ఏర్పాటు చేసారు. ఖాయిలా పడిన పరిశ్రమల విత్త సహాయాన్ని అందించడం కోసం 1971లో ఏర్పాటు చేసిన ఐఆర్‌సిఐ కి 1985లో చట్టబద్ధత కల్పించి ఐఆర్‌బిఐగా మార్చారు. తర్వాత దీనిని 1997లో ఐఐబిఐగా పేరు మార్చారు.

ఖాయిలా పడ్డ సంస్థల పునర్నిర్మాణం, పునరుజ్జీవనంపై సలహాలివ్వడం కోసం 2004లో బోర్డ్ ఆఫ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ఎంటర్‌ప్రైజెస్ (బిఆర్‌పిఎస్ఇ)ను ఏర్పాటు చేసారు. ఇది పెట్టుబడుల ఉపసంహరణ లేదా సంస్థలను మూసివేయడంలో సూచనలు చేస్తుంది.

**పారిశ్రామిక విత్త సంస్థలు :**

పారిశ్రామిక సంస్థలు వాటి ఉత్పాదక కార్యకలాపాలకు వెచ్చించే విత్తం మొత్తాన్ని పారిశ్రామిక విత్తం అంటారు. వివిధ మూలాల నుండి సేకరించిన విత్తాన్ని పరిశ్రమలలో స్థిర మూలధనం, చర మూలధనంగా ఉపయోగిస్తాయి. పరిశ్రమలు తమకు కావలసిన మూలధనాన్ని క్రింద పేర్కొన్న వివిధ మార్గాల ద్వారా సమకూర్చుకుంటాయి.

1.పారిశ్రామిక కంపెనీలు డిబెంచర్లను, బాండ్లను జారీ చేయడం ద్వారా దీర్ఘకాలిక విత్తాన్ని పొందుతాయి.

2.పారిశ్రామిక విత్తానికి మరొక ఆధారం ప్రజల నుండి డిపాజిట్లు స్వీకరించడం

3.పారిశ్రామిక విత్త సంస్థల నుండి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలు తీసుకుంటాయి.

4.మార్కెట్‌లోకి వాటాలను జారీ చేయడం ద్వారా విత్తాన్ని సమకూర్చుకుంటాయి.

5.కంపెనీ, తనకు వచ్చిన లాభాలను పున:పెట్టుబడుల కోసం ఉపయోగించడం.

6.పరిమాణాత్మకంగా ఎక్కువ ప్రాధాన్యమైన మూలం సంస్థలోనే పొదుపు చేసుకోవడం.

**1. భారతపారిశ్రామిక విత్త కార్పోరేషన్ లిమిటెడ్ (ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా-ఐఎఫ్‌సిఐ) :** జులై 1, 1948న భారత ప్రభుత్వంచే స్థాపించబడిన మొట్టమొదటి ఆర్థిక సంస్థ. ఐఎఫ్‌సిఐ అనేది ప్రభుత్వ రంగంలోని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ. 1 జులై 1993లో పబ్లిక్ కంపెనీగా మార్చబడింది. ప్రస్తుతం దీనిని ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌గా పిలుస్తున్నారు.

ఐఎఫ్‌సిఐ కొత్త ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి, పాత ప్రాజెక్టుల విస్తరణకు, ఆధునికీకరణకు అవసరమైన మధ్యకాలిక, దీర్ఘకాలిక పరపతిని సమకూర్చుతుంది. ప్రస్తుతం ఐఎఫ్‌సిఐలో ఐడిబిఐ, సహకార బ్యాంకులు, ఎల్ఐసి,వాణిజ్య బ్యాంకులకు వాటాలున్నాయి.

**విధులు :**

1. పారిశ్రామిక సంస్థలకు 25 సంవత్సరాల కాలపరిమితి ఉన్న ఋణాలు దేశీయ కరెన్సీలో మంజూరు చేస్తుంది. కొన్ని ప్రత్యేక పరిశ్రమలకు విదేశీ కరెన్సీలో కూడా ఋణాలు ఇస్తుంది.
2. ప్రత్యక్షంగా విత్త సహాయం అందించడం ఈ సంస్థ ప్రధాన విధి.
3. పారిశ్రామిక సంస్థలకు మూలధన మార్కెట్‌లో ఋణాలకు హామీ ఇవ్వడం ద్వారా వాటి నిధుల సేకరణకు తోడ్పడుతుంది.
4. పారిశ్రామిక సంస్థలు స్వదేశంలో కాని, విదేశాల నుండి కాని యంత్ర సామాగ్రి కొనుగోలుకు సంబంధించిన వాయిదా చెల్లింపులకు హామీ ఇస్తుంది.
5. నూతనంగా ఏర్పాటు చేసే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గుర్తించడం, నిర్వహించడం మొదలైన అంశాల్లో మార్గదర్శకత్వం వహిస్తుంది.
6. పారిశ్రామిక సంస్థల షేర్లు, డిబెంచర్లను కొనుగోలు చేస్తుంది.
7. వెనుకబడిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పారిశ్రామిక సంస్థలకు ప్రత్యేక రాయితీ ఇస్తుంది.
8. ఔత్సాహిక ఉద్యమదారులకు ప్రోత్సాహకాలు, సాంకేతిక శిక్షణ ఇస్తుంది.
9. విదేశీ సంస్థల నుండి విదేశీ కరెన్సీలో తీసుకున్న ఋణాలకు హామీ ఇస్తుంది.

**2. భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా -ఐడిబిఐ) :** ఐడిబిఐ 1964 జులై1న రిజర్వు బ్యాంకుకు అనుబంధ బ్యాంకుగా వెలిసింది. 1976 ఫిబ్రవరి 16న కేంద్ర ప్రభుత్వ యాజమాన్యం కిందకు బదిలీ చేయడం ద్వారా ప్రభుత్వరంగ సంస్థగా రూపొందింది. 2004 అక్టోబరు1న ఐడిబిఐ లిమిటెడ్‌గా మార్పు చెందింది. 2004 అక్టోబరు నుండి షెడ్యూల్డ్ బ్యాంకుగా పనిచేస్తోంది.

ఇతర పారిశ్రామిక విత్త సంస్థలను సమన్వయం చేస్తూ, పారిశ్రామిక సంస్థలకు శిఖరాగ్ర బ్యాంక్‌గా చెలామణి అవుతున్నది.

**విధులు :**

1. ఇది పరిశ్రమలకు ప్రత్యక్ష, పరోక్ష దీర్ఘకాలిక విత్త సహాయాన్ని అందిస్తుంది.
2. వెనుకబడిన ప్రాంతాల్లో స్థాపించే పారిశ్రామిక సంస్థలకు వడ్డీ రాయితీ, సబ్సిడీలతో కూడిన ఋణాలను మంజూరు చేస్తుంది.
3. పారిశ్రామిక సంస్థలకు మూలధన ఉత్పత్తి సంస్థల నుండి యంత్రాలను వాయిదాల పద్ధతిలో కొనడానికి సహాయపడుతుంది.
4. అభివృద్ధి బ్యాంకుల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, ఔత్సాహిక ఉద్యమదారులకు ప్రాజెక్టు ఎంపికలో సాంకేతిక సహాయం చేయడం.
5. నూతన పారిశ్రామిక సంస్థల ఏర్పాటుకు తోడ్పడుతుంది.
6. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు, వాటి ఆధునీకీకరణ, విస్తరణకు కావలసిన దీర్ఘకాలిక విత్త సహాయాన్ని అందిస్తుంది.
7. కార్పోరేట్ క్లయింట్ల అవసరాలను తీర్చడానికి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్, ఆస్తుల పరపతి, కార్పోరేట్ రుణాలు వంటి వివిధ సదుపాయాలను సమకూర్చుతుంది.

**3. భారత పారిశ్రామిక, పరపతి పెట్టుబడి కార్పోరేషన్ లిమిటెడ్ (ఇండస్ట్రియల్ క్రెడిట్ & ఇన్వెస్ట్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా - ఐసిఐసిఐ) :**

ప్రయివేటు రంగంలోని చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం విత్త సహాయాన్ని అందించడానికి ఐసిఐసిఐని 1951, జనవరిలో స్థాపించారు. ప్రస్తుతం దేశంలో రెండో అతిపెద్ద బ్యాంక్‌గా ఉంది. ఇది భారత్‌లో తొలి యూనివర్సల్ బ్యాంక్.

2002 మే 3న ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్‌ను ఐసిఐసిఐలో విలీనం చేయడం ద్వారా దేశంలో మొదటి యూనివర్సల్ బ్యాంకుగా ఆవిర్భవించింది. భారతదేశంలోని బ్యాంకులు, బీమా సంస్థలు, అమెరికా సంస్థలు, వ్యక్తులు, ఇంగ్లాండుకు చెందిన వినిమయ బ్యాంకులు, భారత్‌లోని సాధారణ ప్రజానీకం ఈ సంస్థలో వాటాదారులుగా ఉన్నారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

